# వార్తపత్రిక

జాతీయ తెలుగు దినపత్రిక

vaarthapatrika.com / epaper.vaarthapatrika.com

TS-02-0297488



vaarthapatrika.com

**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యలపై స్పందించే తత్వం మీకుందా..? సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను అక్షర రూపం దాల్చి బాధితులకు అండగా నిలబడే ధైర్యం మీకుందా..? మీకోసమే వార్తపత్రిక జాతీయదినపత్రిక స్వాగతం పలుకుతుంది. కలం బలంతో ముందుకు సాగుదాం. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా వార్తపత్రికలో, జిల్లాల బ్యూరోలు, మండలలా రిపోర్టర్‌గా పని చేయుటకు జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో ఉత్సహవంతులైన యువతి, యువకులు కావలెను, కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును.


సంప్రదించవలసిన ఫోన్ నంబర్ 9490617567



ఎడిటర్ : మరే చిన్నబాబూ తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 10 శుక్రవారం , ఫిబ్రవరి 06 , 2026 , పేజీలు -08 వెల : 2 /-


## వికసిత్ భారత్ లక్ష్యం దిశగా
# దేశం పరుగులు

- రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్
- ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోంది
- 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నాం
- ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణల అమలు
- దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదు
- మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ స్థానం
- కాంగ్రెస్‌కు దూరదృష్టి లేదు..ఓట్ బ్యాంక్ రాజకీయాలు
- రాష్ట్రపతి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో మోడీ
- విపక్షాల నిరసనలు...నినాదాలు..చివరకు వాకౌట్



**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం ప్రస్తుతం దూసుకెళుతోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రస్తుతం అన్ని జీవిత పార్శ్వాల్లో, వర్గాల్లో మార్పులు కనిపిస్తున్నా యని అన్నారు. సరైన దిశలో దేశం ముందుకు సాగుతోందని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బడ్జెట్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగించారు. విపక్ష నేతల నిరసనలు, నినాదాల నడుమ ప్రధాని ప్రసంగించారు. ఆ తరువాత కొద్ది సేపటికే విపక్షాలు వాకౌట్ చేశాయి. అయితే, ప్రధాని మాత్రం తన ప్రసంగాన్ని కొనసాగించారు. స్వాతంత్ర్యం తొలి నాళ్లల్లో

మిగతా2లో...

## ప్రజాపాలన అందిస్తుంటే
# విషం చిమ్ముతున్నారు

- ఓ కుటుంబం మొత్తం ప్రభుత్వం పడిపోవాలని చూస్తోంది
- అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశాం
- ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ ఇచ్చిన ఘనత సోనియమ్మది
- పదేళ్లలో బిఆర్ఎస్ పేదలకు ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు
- బిజెపి అధ్యక్షుడు పాలమూరుకు వచ్చి హామీలపై మాట్లాడలేదు
- బిజెపికి ఈ ఎన్నికల్లో ఒక్కసీటు కూడా రాకుండా చేస్తాం
- కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో సిఎం రేవంత్
- పార్టీ అభ్యర్థులు క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలని హితవు



**కరీంనగర్,ఫిబ్రవరి 5 :** ప్రజా ప్రభుత్వం ఏర్పడి ప్రజాపాలన అంది స్తుంటే కొందరు విషం చిమ్ముతున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోవాలని కుటుంబం మొత్తం దాడికి దిగుతోందని పరోక్షంగా కెసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేశారు. తెలంగాణలో 123 మున్సిపాలిటీలు, ఏడు కార్పొరేషన్లలో అభివృద్ధి పనులకు రెండేళ్లలో రూ.17,442 కోట్లు ఖర్చు చేశామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా గుమ్లాపూర్‌లో పర్యటించిన సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గుమ్లాపూర్‌లో ఏర్పాటు చేసిన సభలో ప్రసంగించారు. తెలంగాణ ఏర్పాటు చేస్తామని సోనియాగాంధీ కరీంనగర్ గడ్డపై నుంచి మాట ఇచ్చారు. ఏపీలో పార్టీ అధికారం కోల్పోయినా మాట తప్పకుండా తెలంగాణ ఇచ్చారు. తెలంగాణను కాంగ్రెస్ ఇచ్చినా.. బీఆర్ఎస్‌కు

మిగతా2లో...

## మేడారంలో అత్యాచారం
# ఘటన అబద్ధం

- తేల్చి చెప్పిన జాతీయ మహిళా కమిషన్



**ములుగు,ఫిబ్రవరి 5 :** మేడారం జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరగలేదని జాతీయ మహిళా కమిషన్ ఎంక్వయిరీ

మిగతా2లో...

## భగవంతుడిపైనా పగబట్టిన
# వైసిపి

- వైసిపి హయాంలో వరుసబెట్టి హిందుత్వపై దాడులు
- ఆలయాలు ధ్వంసం...రథం దగ్ధం..ఆభరణాల చోరీ
- సిట్ నివేదికలో వైసిపికి ఎక్కడా క్లీన్‌చిట్ ఇవ్వలేదు
- మీడియా సమావేశంలో పవన్ కళ్యాణ్ ఆగ్రహం



**అమరావతి, 5 :** తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ విషయంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. సున్నిత అంశాలపై చాలా ఆలోచించి మాట్లాడాలని తెలిపారు. సిట్ నివేదికను సీఎం చంద్రబాబు తమకు చదివి వినిపించారని ప్రస్తావించారు. జంతువుల కొవ్వు

మిగతా2లో...

## మేఘాలయలో
# అక్రమ బొగ్గు తవ్వకాలు

- పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం




## అందుబాటులోకి
# భారత్ ట్యాక్సీ

- యాప్‌ను ప్రారంభించిన అమిత్ షా




## పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి...
# రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

- తులం బంగారం వచ్చినోళ్లు కాంగ్రెస్‌కు ఓటేయండి
- సిరిసిల్ల ప్రచారంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్



**రాజన్న సిరిసిల్ల,ఫిబ్రవరి 5 :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలకు చెందిన కీలక నేతలు ప్రచారంలో ఫుల్ బిజీగా ఉన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం బివైనగర్ లో మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత కేటీఆర్ పాల్గొన్నారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారని

మిగతా2లో...


## పన్నెండేళ్లుగా తెలంగాణలో
# బానిస ప్రభుత్వాలు

- పదేళ్ల బిఆర్ఎస్,రెండేళ్ల కాంగ్రెస్‌తో ఒరిగిందొ శూన్యం
- మజ్లిస్ కనుసన్నల్లోనే రెండు ప్రభుత్వాల పాలన
- మద్యం ఆదాయం..భూముల అమ్మకం ఇదే పాలసీనా
- రేవంత్ సర్కార్‌పై ఘాటు విమర్శలు చేసిన కిషన్ రెడ్డి



**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** తెలంగాణను రక్షించుకోవా లంటే బీజేపీకి ఓటు వేయాలని ప్రజలకు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి సూచిం చారు. పన్నెండు ఏళ్లుగా తెలంగాణలో బానిస ప్రభుత్వా లు నడుపుతున్నారని విమర్శించారు. మజ్లిస్ కనుసన్నల్లో బీఆర్ఎస్ పదేళ్లు బానిస పాలన చేస్తే.. కాంగ్రెస్ పార్టీ సైతం మజ్లిస్ ఓట్ల కోసం బానిస పాలన చేస్తుందంటూ మండిప డ్డారు. గురువారం హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి

మిగతా2లో...



## గ్రూప్-1 ఉద్యోగులకు
# ఊరట

- సింగిల్ బెంచ్ తీర్పును రద్దు చేసిన ధర్మాసనం

**హైదరాబాద్,ఫిబ్రవరి 5 :** గ్రూప్ 1 ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు తెలంగాణ హైకోర్టు ఊరట కల్పించింది. గ్రూప్ 1 నియామకాల వ్యవహారంలో సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును రద్దు

మిగతా2లో

# బిజెపిని గెలిపిస్తే
# దండిగా నిధులు

- ప్రచారంలో హామీలు గుప్పించిన బండి



వార్తపత్రిక
జాతీయ తెలుగు దినపత్రిక



# వికసిత్ భారత్ లక్ష్యం దిశగా దేశం పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

భారత్ ప్రపంచంలో 6వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉండేదని అన్నారు. కానీ, మునుపటి ప్రభుత్వాల విధానాల కారణంగా 2014 నాటికి 11వ స్థానికి పడిపోయిందని అన్నారు. ప్రపంచంలో భారత్ పరపతి పెరుగుతోందని అన్నారు. ఈయూ సహా 27 దేశాలతో భారత్ అనేక ఒప్పందాలు చేసుకుందని గుర్తు చేశారు. 9 దేశాలతో ట్రేడ్ డీల్ చేసుకుంటున్నామని చెప్పారు. రీఫార్మ్.. పెర్ఫార్మ్.. ట్రాన్స్‌ఫార్మ్ దిశగా భారత్ సాగుతోందని అన్నారు. ఉత్పత్తి రంగంలో అనేక విజయాలు సాధించామని చెప్పారు. ఎక్స్‌ప్రెస్ వేగంతో సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని అన్నారు. భారత్‌లో ప్రతిభావంతమైన యువతకు కొరత లేదని వ్యాఖ్యానించారు. రానున్న 25 ఏళ్లు భారత్‌కు అత్యంత కీలకమని వ్యాఖ్యానించారు. దేశ ప్రగతి సాధనలో వెనకడుగు వేసేది లేదని కూడా తేల్చి చెప్పారు. ఒకప్పుడు భారత్ బలహీనమైన ఐదు ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉండేదని అన్నారు. ప్రస్తుతం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుతోందని చెప్పారు. ప్రపంచ సవాళ్లకు భారత్ పరిష్కారాలు చూపించే స్థితిలో నిలిచి ఒక ఆశాకిరణంగా మారిందని అన్నారు. అధిక వృద్ధి రేటు, తక్కువ ద్రవ్యోల్బణం కలగలిసిన అరుదైన స్థితిలో భారత్ ఉందని అన్నారు. మునుపటి ప్రభుత్వాల తప్పులను సరిచేసేందుకే అధిక శాతం తమ శక్తియుక్తులను వినియోగించాల్సి వస్తోందని అన్నారు. గత ప్రభుత్వాల కారణంగా మూటగట్టుకున్న ప్రతికూల అభిప్రాయాన్ని తొలగించుకుంటున్నామని అన్నారు. ఈ నష్టాన్ని సరిచేసేలా భవిష్యత్తుకు తగిన విధానాలతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. గ్లోబల్ సౌత్‌గా పేరు పడ్డ దేశాల తరపున భారత్ అంతర్జాతీయ వేదికలపై బలంగా తన వాణిని వినిపిస్తోందని ప్రధాని మోదీ అన్నారు. ప్రపంచదేశాలకు విశ్వసనీయ భాగస్వామిగా భారత్ అవతరించిందని చెప్పారు. కాంగ్రెస్‌కు దార్శనికత లేదని విమర్శించారు. ఫలితంగా భారత్ చాలా కాలం పాటు కష్టాలు పడిందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కారణంగా వ్యవస్థలు బలహీనపడతాయని అన్నారు. ప్రపంచంలో అగ్రగామి దేశాలు భారత్‌తో వాణిజ్య ఒప్పందాల కోసం ఉత్సుకతతో ఉన్నాయని చెప్పారు. ఈయూ ట్రేడ్ డీల్‌తో ప్రపంచంలో స్థిరత్వంపై వివిధ దేశాలకు నమ్మకం పెరిగిందని అన్నారు. అమెరికాతో ఒప్పందంతో ఈ భావన మరింత బలపడిందని వ్యాఖ్యానించారు. ఇకపోతే కాంగ్రెస్‌పై ప్రధాని మోదీతీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ పార్టీకి దూరదృష్టి, ఎటువంటి ప్రణాళిక లేదన్నారు. తనతోపాటు ఓ వర్గంపైనా ద్వేషాన్ని పెంచుకుంటోందన్నారు. ఇటీవల లోక్‌సభలో చోటుచేసుకున్న పరిణామాలు తనను తీవ్రంగా బాధించాయన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై రాజ్యసభలో ప్రసంగించిన ప్రధాని మోదీ..

# ప్రజాపాలన అందిస్తుంటే విషం చిమ్ముతున్నారు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు పట్టం కట్టారు. ప్రజా తీర్పును కాంగ్రెస్ పార్టీ శిరసావహించింది. పదేళ్లలో పన్నుల రూపంలో రూ.20లక్షల కోట్లు ప్రజలు ప్రభుత్వానికి కట్టారు. కానీ, పదేళ్లలో పేదలకు రెండు పడక గదుల ఇళ్లు కూడా కట్టించలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంలో మున్సిపల్ ఎన్నికలు వచ్చాయి. పాలమూరు జిల్లాలో మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి భాజపా జాతీయ అధ్యక్షుడిని తీసుకొచ్చారు. కాళేశ్వరం, పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టులకు జాతీయ హోదా ఇవ్వలేదు, మెట్రో రైలు మంజూరు చేయలేదు..మూసీకి నిధులు ఇవ్వలేదు. రీజినల్ రింగ్‌రోడ్డు పూర్తి చేస్తామని చెప్పలేదు. ఇవేమీ ఇవ్వకుండా భాజపా జాతీయ అధ్యక్షుడిని ఎందుకు తీసుకొచ్చారని ప్రశ్నించారు. దేశంలోని భాజపా అగ్రనేతలందరినీ ఎన్నికల ప్రచారానికి తీసుకొచ్చినా ఒక్క మున్సిపాలిటీ అయినా గెలుస్తారా? కాంగ్రెస్ సత్తా ఏంటో భాజపాకు చూపిస్తాం అని రేవంత్ అన్నారు. భాజపా, బీఆర్ఎస్ బంధం ఫెవికాల్ బంధం కాదా?. లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ అవయవదానం చేసింది. ఓట్లు, సీట్లు దానం చేసి 8 చోట్ల భాజపా ఎంపీలను గెలిపించారు. 8 చోట్ల డిపాజిట్లు కోల్పోయినా తామే గెలుస్తామని బీఆర్ఎస్ రంకెలేస్తోంది. బీఆర్ఎస్ రూ.లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం..మూడేళ్లలోనూ కూలేశ్వరం అయింది. కాళేశ్వరాన్ని బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుందని మోదీ, అమిత్ షా స్వయంగా చెప్పారు. కానీ, కాళేశ్వరంపై సీబీఐ విచారణ జరిపించాలని అసెంబ్లీలో తీర్మానం చేసి పంపిస్తే.. ఇప్పటి వరకు కేంద్రం స్పందించలేదు. దీనిపై కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలని సీఎం డిమాండ్ చేశారు. రాజకీయాల్లో డబ్బులతో కాదు.. నమ్మకంతోనే గెలుస్తామని మున్సిపల్ ఎన్నికల బరిలో దిగిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. 'ప్రజలకు నమ్మకం కలిగించండి.. అదొక్కటే మిమ్మల్ని గెలిపిస్తుంది' అని వారికి స్పష్టం చేశారు. గురువారం నాడు కరీంనగర్‌లో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారితో ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. ఇవి కార్యకర్తల ఎన్నికలని తెలిపారు. కార్యకర్తలకు సముచిత స్థానం ఇచ్చినప్పుడే పార్టీ బలపడుతుందని పేర్కొన్నారు. ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని నేతలకు ఆయన సూచించారు. అధికారంలోకి వచ్చిన ఈ రెండేళ్లల్లో ఎన్నో సంక్షేమ పథకాలను అందించామని.. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు రేవంత్ రెడ్డి. అయితే అధికార పార్టీలో టికెట్ ఆశించే వాళ్లు ఎక్కువగా ఉండటం సహజమని.. ఎంతో మంది పోటీ పడ్డా.. కాంగ్రెస్ పార్టీ బీఫామ్ దక్కడం మీ అదృష్టమని అభ్యర్థులకు సోదాహరణగా వివరించారు. ఒక్క ఓటు.. గెలుపు ఓటములను నిర్ణయిస్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. టికెట్ రాని వారిని కూడా సమన్వయం చేసుకుని ముందుకు వెళ్లాలంటూ ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థలకు దిశానిర్దేశర చేశారు ముఖ్యమంత్రి. పదేళ్ల పాలనలో గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వకపోయినా మన ప్రభుత్వంలో అర్హులందరికీ రేషన్ కార్డులు అందించామని చెప్పుకొచ్చారు. పేదలకు సన్న బియ్యం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించామని వివరించారు. మహిళా గ్రూపులకు సున్నా వడ్డీ రుణాలు అందించామని పేర్కొన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు అందించామన్నారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలతోపాటు వాటి వల్ల చేకూరిన లబ్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మున్సిపల్ అభ్యర్థులకు స్పష్టం చేశారు.

# భగవంతుడిపైనా పగబట్టిన వైసిపి

(మొదటి పేజీ తరువాయి)

కలిసిందని చెప్పడం చాలా సున్నిత అంశమని పేర్కొన్నారు. మాట్లాడేటప్పుడు పర్యవసానాలు ఆలోచించే ముందుకెళ్తామని చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు నివాసంలో భేటీ అనంతరం పవన్ కల్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఐదేళ్లు తామే అధికారంలో ఉంటామని.. రాజకీయ లబ్ధి కోసం మాట్లాడాల్సిన అవసరం ఏముందని పవన్ ప్రశ్నించారు. భగవంతుడిపైనా వైసీపీ పగబట్టిందని ధ్వజమెత్తారు. అందరం ఏడు కొండలు అంటామని.. వైసీపీ వాళ్లు రెండు కొండలు అంటారని అన్నారు. వైసీపీ హయాంలో హిందూ మతంపై చాలా దాడులు జరిగాయని ఆరోపణలు చేశారు. రామతీర్థంలో శ్రీరామచంద్రుడి విగ్రహం ధ్వంసం చేశారని ఫైర్ అయ్యారు. దుర్గమ్మ ఆలయంలో చోరీ జరిగితే.. ఇవి పోతే ఇంకొకటి కొందామన్నారని చెప్పుకొచ్చారు. అంతర్వేదిలో రథం కాలిపోతే ఎవరో పిచ్చివారు చేశారని చెప్పారన్నారు. నెయ్యి కల్తీ అంశంలో మతాల ప్రస్తావన లేదని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. 'తప్పు చేసి క్షమాపణ అడగకుండా మమ్మల్నే క్షమాపణ అడుగుతున్నారు. శ్రీవారి విషయంలో తప్పుచేసిన వారు నాశనమైపోతారు. సిట్ రిపోర్ట్ ఎక్కడా వైసీపీకి క్లీన్‌చిట్ ఇవ్వలేదన్నారు. రిపోర్ట్‌లో జంతువుల కొవ్వు ఉందని స్పష్టంగా ఉంది. భగవంతుడితో పెట్టుకున్నవారు సర్వనాశనం అయిపోతారు తప్ప బతికున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా చేసిన మహాపాపానికి దేవుడిని క్షమాపణ కోరుకోవాలి. భగవంతుడికి మోకరిల్లే వరకూ విషయాన్ని వదిలిపెట్టం. హిందూ ధర్మాన్ని కాపాడే విషయంలో చాలా స్పష్టంగా ఉన్నాం. కల్తీ లడ్డూ వ్యవహారం ముమ్మాటికీ తెలిసి చేసిన నేరం. 2022లోనే కల్తీ నిర్ధారణ అయ్యింది. అయినా అయోధ్యకు అవే కల్తీ లడ్డూలు పంపి మహాపాపానికి ఒడిగట్టారు' అని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. కల్తీ లడ్డూ వ్యవహారంలో కళ్ల ముందు ఎన్నో వాస్తవాలు కనిపిస్తుంటే మాట్లాడకపోవటం సబబు కాదని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. 'అన్ని నివేదికలు.. ప్రసాదంలో వాడిన పదార్థాల్లో నెయ్యి లేదని నిర్ధారించాయి. ఎన్డీడీబీ జంతుకొవ్వు అవశేషాలు నిర్ధారిస్తే, తమ వద్ద అలాంటి పరీక్ష చేసే సామర్థ్యం లేదని ఎన్డీఆర్ఐ చెప్పింది. ప్రతీమాట భక్తుల మనోభావాలు, సెంటిమెంటును దృష్టిలో పెట్టుకునే మాట్లాడుతున్నాం. దేవుడి విషయాన్ని రాజకీయం చేయకూడదనే నిష్ఠతో వ్యవహరిస్తూ వస్తున్నాం. ప్రజలకు వాస్తవాలు చెప్పకుంటే అది ఇంకా పెద్ద తప్పు అవుతుందనే నిజాలు బయటపెడుతున్నాం. వైసీపీ హయాంలో పెద్దఎత్తున దేవాలయాలపై దాడులు జరిగితే ఎలాంటి చర్యలు తీసుకోలేదు' అని పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పదేళ్ల బిఆర్ఎస్ అభివృద్ధి... రెండేళ్ల కాంగ్రెస్ దోఖా పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఆయన విమర్శించారు. 'ఓవైపు అభివృద్ధి చేసిన బీఆర్ఎస్, మరోవైపు ఇచ్చిన హామీలు మరచిన కాంగ్రెస్, ఎప్పుడో ఒకసారి దేవుని పేరు చెప్పుకుని వచ్చే బీజేపీ పార్టీలు ఉన్నాయి. ఎవరికి ఓటు వేయ్యాలో మీరే నిర్ణయించుకోవాలి' అని కేటీఆర్ అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో ప్రధాన పోటీ గత పదేళ్లలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన బీఆర్ఎస్ పార్టీకి, గడిచిన రెండేళ్లలో ఉన్న సంక్షేమ పథకాలను ఎత్తివేసిన కాంగ్రెస్ పార్టీకి మధ్య ఉన్నదని కేటీఆర్ చెప్పారు. మరోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేస్తేనే తగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు తిరిగి ప్రారంభమవుతాయని, ఆ దిశగా ఈ మున్సిపల్ ఎన్నికలతోనే కేసీఆర్‌ను ముఖ్యమంత్రిని చేసుకునే కార్యక్రమం ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీని గనుక ఈ మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయకుంటే, ఇచ్చిన హామీల మోసంపైన ప్రశ్నించకుంటే, మరో మూడు సంవత్సరాల దాకా అంటే శాసనసభ ఎన్నికల వరకు ప్రజలకి ప్రభుత్వాన్ని, కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే అధికారం, అవకాశం రాదని చెప్పారు. ఇప్పుడు గనుక ప్రభుత్వానికి ఒక హెచ్చరిక చేసేలా సురుకు పెట్టకుంటే కాంగ్రెస్ పార్టీ తన మోసాలను కొనసాగిస్తుందని అన్నారు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇస్తానన్నారు. కానీ, వాళ్లు ఉన్న పుస్తెలు ఎత్తుకు పోయే రకం. నాపై కోపంతో బతుకమ్మ చీరలు బంద్ చేశారు. నేతన్నల బతుకుదెరువుపై దెబ్బ కొట్టారు. దేవుని గుడి వద్ద ఉండి అడుక్కుతినేవారిలాగా, దేవుని పేరుతో ఓట్లడుక్కోవడానికి మాత్రమే బీజేపీ వారే వస్తారు. అలానే కాంగ్రెస్ కు ఓటేస్తే సిరిసిల్ల జిల్లాను తీసేస్తారు. తులం బంగారం వచ్చిన వారు కాంగ్రెస్ కు ఓటెయ్యండి, రానివారు బీఆర్ఎస్‌కు ఓటెయ్యండి. సిరిసిల్ల బతుకుదెరువు లేకుండా చేసినోడికి, గట్టి బుద్ధి చెప్పాలి' అని కేటీఆర్ తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక వార్డుల ప్రజలను, పట్టణ ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. మున్సిపల్ ఎన్నికల కోసం మరోసారి అబద్దాలు చెబతోందని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మళ్లీ కాంగ్రెస్ పార్టీ మాటలు నమ్మి ఓటువేస్తే.. మళ్లీ మోసపోవడం ఖాయం' అని కేటీఆర్ అన్నారు.

## మేడారంలో అత్యాచారం ఘటన అబద్ధం

(మొదటి పేజీ తరువాయి)

కమిటీ తేల్చి చెప్పింది. గురువారం మధ్యాహ్నం జాతీయ మహిళా కమిషన్ సభ్యులు డెలినా, కంచన్ కట్టర్ ఆధ్వర్యంలో విచారణ కమిటీ ములుగుకు చేరుకుంది. అనంతరం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ దివాకరం, ఎస్పీ రామ్‌నాథ్ కేకన్‌తో కమిటీ సమావేశమైంది. ఆ తర్వాత గ్యాంగ్ రేప్‌పై విచారణ చేపట్టింది. అలాగే ఈ ఘటన జరిగిందంటూ ఆరోపిస్తున్న ప్రదేశాన్ని సైతం కమిటీ సభ్యులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు పరిశీలించారు. ఈ జాతరలో ఎలాంటి గ్యాంగ్ రేప్ ఘటన జరగలేదని సదరు కమిటీ ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చింది. దాంతో పోలీసుల నుంచి లిఖిత పూర్వక నివేదిక వచ్చాక.. జాతీయ మహిళా కమిషన్‌కు ఈ ఎంక్వయిరీ కమిటీ.. రిపోర్టును అందించనుంది. మేడారంలో జనవరి 28 నుంచి 31వ తేదీ వరకు సమ్మక్క-సారలమ్మ జాతర జరిగింది. ఈ జాతరలో బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందంటూ సోషల్ మీడియాలో వార్త వైరల్ అయింది. మామిడితోటలో ఛత్తీస్‌గఢ్‌కు చెందిన పలువురు యువకులు వాష్ రూమ్‌కు వెళ్లిన బాలికపై అత్యాచారానికి పాల్పడినట్లు ప్రచారం జరిగింది. అనంతరం ఈ ఘటనకు కారణమైన యువకులు జంపన్నవాగు సమీపంలోని ఒక షాపులో దాక్కున్నారని.. వారిని పోలీసులు తీసుకువెళ్లినట్లు ఆ వార్త కథనంలో పేర్కొన్నారు. ఈ వార్తను ఇప్పటికే ములుగు ఎస్పీ రామ్‌నాథ్ సుధీర్ కేకర్ ఖండించారు. అలాంటి ఘటన ఏదీ చోటు చేసుకోలేదని స్పష్టం చేశారు. మరోవైపు ఈ ఘటనపై జాతీయ మహిళా కమిషన్ సీరియస్ అయింది. కమిషన్‌లోని సభ్యులతో విచారణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ.. ములుగు వచ్చి వాస్తవ పరిస్థితులు పరిశీలించి.. కమిషన్‌కు నివేదిక అందజేయనుంది.

# మేఘాలయలో అక్రమ బొగ్గు తవ్వకాలు

**● పేలుడు ఘటనలో 16మంది దుర్మరణం**

**షిల్లాంగ్,ఫిబ్రవరి 5 :** మేఘాలయ రాష్ట్రంలో అక్రమ బొగ్గు తవ్వకాలు మరోసారి భారీ ప్రాణ నష్టానికి కారణమయ్యాయి. తూర్పు జైంతియా హిల్స్ జిల్లాలోని ఓ గనిలో బొగ్గు తవ్వుతుండగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు ధాటికి 16 మంది కార్మికులు ప్రాణాలు కోల్పోగా.. ఒకరు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, రెస్క్యూ టీమ్ ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఈ గనిని అక్రమంగా నిర్వహిస్తున్నట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే పేలుడికి గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. మేఘాలయలో ర్యాట్ హోల్ మైనింగ్, అశాస్త్రీయ పద్ధతుల్లో తవ్వకాలు జరుపుతున్నారు. అయితే, ఈ తవ్వకాలను 2014 నుంచి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఔఉ÷) నిషేధించింది. ర్యాట్ హోల్ అంటే.. సమాంతరంగా సన్నని గుంత తవ్వుతూ బొగ్గును బయటకు వెలికి తీసే పద్ధతి. సుమారు 3, 4 అడుగుల వెడల్పుతో ఈ గుంతలు ఉంటాయి. అచ్చం ఎలుకలు బొరియలు తవ్వినట్టుగా ఉంటాయి కాబట్టి దీనికి 'ర్యాట్ హోల్ మైనింగ్' అనే పేరు వచ్చింది. ఇటీవల ఈ తవ్వకాలపై ఎన్జీటీ నిషేధాన్ని సుప్రీంకోర్టు కూడా సమర్థించింది.

# అందుబాటులోకి భారత్ ట్యాక్సీ

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 5 :** ప్రైవేటురంగ ట్యాక్సీ సంస్థలు ఓలా, ఉబర్, ర్యాపిడోకు పోటీగా కేంద్ర ప్రభుత్వం భారత్ ట్యాక్సీ పేరిట కొత్త యాప్‌ను తీసుకొచ్చింది. కేంద్రమంత్రి అమిత్ షా గురువారం ఈ యాప్‌ను ప్రారంభించారు. ప్రయోగాత్మకంగా చేపట్టిన సేవలు విజయవంతమైన నేపథ్యంలో ఎట్టకేలకు అందుబాటులోకి తెచ్చారు. తొలుత ఢిల్లీ-రాజధాని ప్రాంతం, గుజరాత్ రాష్ట్రాల్లో సేవలు లభిస్తాయి. రాబోయే మూడేళ్లలో కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు, ద్వారక నుంచి కామాఖ్య వరకు భారత్ ట్యాక్సీ సేవలను తీసుకొస్తామని అమిత్‌షా పేర్కొన్నారు. ఇందులో లాభాలు డ్రైవర్లకే వెళతాయని చెప్పారు. ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా కార్లు, త్రీవీలర్లు, టూవీలర్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. దేశంలో క్యాబ్ బుకింగ్ సేవల్లో ఉబర్, ఓలా, ర్యాపిడో వంటి సంస్థలు కీలక భూమిక పోషిస్తున్నాయి. డ్రైవర్ల నుంచి ఆయా సంస్థలు కొంతమొత్తం కమిషన్‌గా వసూలు చేస్తున్నాయి. వారి శ్రమను ఆయా కంపెనీలు దోచుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో మల్టీ స్టేట్ కోపరేటివ్ సొసైటీస్ యాక్ట్ కింద 2025 జూన్ 5న 'భారత్ ట్యాక్సీ'కి కేంద్రం రూపకల్పన చేసింది. జీరో కమిషన్, సర్జ్‌ప్రైసింగ్ లేని విధానం, డ్రైవర్లకు లాభాలు పంచిపెట్టడం దీని ముఖ్య ఉద్దేశం. ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో డిసెంబర్ 2 నుంచి ప్రయోగాత్మకంగా సేవలందిస్తున్నారు. ఇప్పటి వరకు 3 లక్షల డ్రైవర్లు ఇందులో చేరగా.. లక్ష మంది యూజర్లు రిజిస్టర్ అయ్యారు. రోజుకు 10 వేల రైడ్లు జరిగాయి. సుమారు రూ.10 కోట్లను డ్రైవర్లకు లాభాలుగా అందినట్లు కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ పేర్కొంది. డ్రైవర్లకు 'సారథి' పేరిట ఆరోగ్య, ప్రమాద బీమా, రిటైర్మెంట్ సేవింగ్స్ కూడా లభిస్తాయి.

# గ్రూప్-1 ఉద్యోగులకు ఊరట

(మొదటి పేజీ తరువాయి)

చేస్తూ చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. గతంలో.. గ్రూప్ 1 నియామకాలపై విచారణ చేపట్టిన సింగిల్ బెంచ్ ధర్మాసనం.. జనరల్ ర్యాంకింగ్ లిస్టును రద్దు చేస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అలాగే మెయిన్స్ పరీక్ష జవాబు పత్రాలను పునః మూల్యాంకనం చేయాలని నాడు న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ టీజీపీఎస్సీతో పాటు ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులు హైకోర్టులో పిల్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి.. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. తుది తీర్పునకు లోబడి గ్రూప్ 1 నియామకాలు చేపట్టవచ్చని ఇప్పటికే గతంలో ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసిన విషయం తెలిసిందే. ఆ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 562 మంది అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేసింది.

# బిజెపిని గెలిపిస్తే దండిగా నిధులు

**కరీంనగర్,ఫిబ్రవరి 5:** మున్సిపాలిటీల్లో బిజెపిని గెలిపిస్తే నిధుల వరద పారిస్తానని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. మున్సిపాలిటీలకు వచ్చేది కేంద్ర నిధులేనని అన్నారు. గ్రామ పంచాయతీలకు ఇప్పటికే కేంద్రం రూ.259 కోట్లు విడుదల చేసిందని, మున్సిపల్ ఎన్నికల్లో భాజపాని గెలిపిస్తే మొదటి విడతగా తెలంగాణకు రూ.500 కోట్లు తీసుకొస్తామని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ అన్నారు. హుజూరాబాద్ సూపర్ బజార్ చౌరస్తాలో గురువారం నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కేంద్రం నుంచి అభివృద్ధి పనుల కోసం రూ.వందల కోట్లు తీసుకొచ్చాం. ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని పరికరాలు తీసుకొస్తే రాష్ట్ర ప్రభుత్వం సరైన సిబ్బందిని నియమించట్లేదు. గత పదేళ్ల నుంచి హుజూరాబాద్ అభివృద్ధి చెందలేదు. కాంగ్రెస్‌గతంలో ఇచ్చిన హామీలు అమలు నెరవేర్చిందా? ఈ ప్రభుత్వం హుజూరాబాద్ మున్సిపల్ అభివృద్ధికి ఒక్కపైసా ఇవ్వలేదు. ఈ ఎన్నికల్లో భాజపాను గెలిపిస్తే ఇక్కడ మినీ స్టేడియం నిర్మిస్తాం. కాంగ్రెస్‌ను గెలిపిస్తే అన్ని ట్యాక్సులు పెంచుతారు. మేం దిల్లీ నుంచి నిధులు తీసుకొచ్చి హుజూరాబాద్‌ను అభివృద్ధి చేయిస్తామని కేంద్ర మంత్రి బండి అన్నారు.

# పన్నెండేళ్లుగా తెలంగాణాలో బానిస ప్రభుత్వాలు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ..ప్రభుత్వ భూములను విక్రయించడం అభివృద్దా? అంటూ ఈ రెండు పార్టీల నేతలను సూటిగా ప్రశ్నించారు. మద్యం, డ్రగ్స్‌తో కుటుంబాలు పతనం అవుతున్నా.. ఈ ప్రభుత్వానికి కావాల్సింది మాత్రం ఆర్థిక వనరులేనని కేంద్ర మంత్రి అన్నారు. భూములు అమ్మాలి.. అప్పులు చేయాలనేది కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్.. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు ధనిక రాష్టాన్ని అప్పుల పాలు చేశాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రజా ప్రభుత్వం కాదు.. అవినీతి, దోపిడి ప్రభుత్వమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అభివర్ణించారు. వీధి దీపాలు వెలిగించేందుకు డబ్బులు లేని దౌర్భాగ్య పరిస్థితిలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ఉందని వ్యంగ్యంగా అన్నారు. పని చేసే పార్టీలకే ఓటు వేయాలని సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగస్తులకు ఐదు డీఏలు ఇంకా పెండింగ్‌లోనే ఉన్నాయంటూ కిషన్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఇదా ప్రజా ప్రభుత్వమా.. పని చేసే ప్రభుత్వమా? సమాధానం చెప్పాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. పని చేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. పొరుగునున్న ఆంధ్రప్రదేశ్‌లో అనేక విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో ఎందుకు లేవని ఆయన రేవంత్ ప్రభుత్వాన్ని నిలదీశారు. గత పదేళ్లు ఏమీ చేశారంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం.. కాంగ్రెస్ పార్టీకి బంగారు బాతు అయిందన్నారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా.. ఇక్కడి నుంచే నగదు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగుల బెనిఫిట్స్ మాత్రం ఇవ్వరన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ఆర్ఆర్ ట్యాక్స్‌తో వ్యాపారస్తులు భయపడుతున్నారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మున్సిపాలిటీలకు ఎంత నగదు ఇచ్చారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని బల్లగుద్ది మరి ప్రశ్నించారు. ఫిక్స్‌డ్ రేట్స్.. వన్ టైమ్ పేమెంట్‌ను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పక్కగా కొనసాగిస్తుందని విమర్శించారు. గత 26 నెలల్లో ఏమీ చేసిందో చెప్పాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ఇంటి అల్లుడి ఫోన్ ట్యాపింగ్ చేసిన దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఏమీ పీకారని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బాషలో అడుగుతున్నా నన్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్ళారని కేంద్ర మంత్రి


# మున్సిపాలిటీని అభివృద్ధి చేశాం మరోసారి ఆశీర్వదించండి

- ఇంటింటికి నల్లా నీళ్లు ఇచ్చాము సిసి రోడ్లు ఏర్పాటు చేశాం
- అందరికీ అందుబాటులో ఉన్నాము మంచి మనస్సుతో ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటెయ్యండి
- రెండో వార్డు మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్
- రెండవ వార్డు అభ్యర్థి చెట్ల నర్సింహులును భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు
- ఓటర్ల నుంచి అపూర్వ స్పందన రావడంతో సంతోషం వ్యక్తం చేసిన అంజయ్య యాదవ్









**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి05:** బీఆర్ఎస్ పాలనలో షాద్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగాలలో అభివృద్ధి చేశామని, మేము చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు కనిపిస్తుందని, మరో మరో బీఆర్ఎస్ అభ్యర్థులను మంచి మనస్సుతో ఆశీర్వదించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. గురువారం మున్సిపాలిటీలోని రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి చెట్ల నరసింహులుకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించి ఓటర్లను అభ్యర్థించిన అనంతరం మాట్లాడారు. వేసవికాలం వచ్చిందంటే మంచినీళ్ల కోసం అల్లాడిన ప్రజలకు ఇంటింటికి మంచినీళ్లనిచ్చి, మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కుతుందని, కాలనీలలో ప్రజలకు అవసరమయ్యే మౌలిక వసతులను పూరిస్తాయిలో పరిష్కరించేందుకు తమ వంతుగా కృషి చేశామని వివరించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిత్యం పరితపిస్తూ పని చేసే నాయకత్వం బీఆర్ఎస్ పార్టీలో ఉందని, చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. రెండో వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి నర్సింహులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. ప్రజల నుంచి వస్తున్న అపూర్వ స్పందనతో బీఆర్ఎస్ పార్టీకన్న విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, ఆకుల శ్రీశైలం, లింగారెడ్డిగూడ, నాగులపల్లి, రాసమల్లగూడ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు,
రెండవ వార్డు బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

# తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ (ఎన్ యు జె ఐ అనుబంధం)

- టి జె ఎం యు యూనియన్ ఆధ్వర్యములో ఖమ్మం లో జరగ బోయే ఖమ్మం జిల్లా జెనరల్ బాడీ సమావేశానికి జర్నలిస్టులకు ఆహ్వానం
- టి జె ఎం యు యూనియన్ వ్యవస్థాపకులుడరాష్ట్ర అధ్యక్షులు ఒక ప్రకటన విడుదల చేశారు
- వేదిక:- ది 05/02/2026 న గురువారం సి పి ఐ ఎం పార్టీ ఆఫీస్ పక్కన మంచికంటి భవన్ ఖమ్మం నందు ఉదయం 10 గంటలకు నిర్వహించు చున్నాము



**వార్తపత్రిక (ప్రతినిధి ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో ప్రశాంత్ పీబ్రవరి 04 :** జర్నలిస్టులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా నియోజకవర్గం,వివిధ మండలాల జర్నలిస్టులు, వారు అందరూ తప్పకుండా రాగలరు అని తెలియజేస్తున్నాం.
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి కూడా కొంత మందిని ఈ ఖమ్మం సమావేశానికి హాజరు కావాలని ఆసక్తి కలిగిన జిల్లా కమిటీ వారిని,సభ్యులను కూడా ఆహ్వానించడం జరిగింది.
ఈ సమావేశములో ముఖ్య అతిథులుగా సి పి ఐ ఎం పార్టీ కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జర్నలిస్టుల నుద్దేశించి వారి సలహాలు సూచనలు ఇచ్చి ప్రస్తుతం జరుగుతున్న జర్నలిస్టుల సమస్యలు, ప్రభుత్వ విధానాలపై వివరణ ఇచ్చి ప్రసంగిస్తారు.
**విశిష్ట అతిథి:-** గోరెంట్ల జానకి రామయ్య ఎం ఏ ఎల్ ఎల్ బి స్టేట్ లీగల్ అడ్వైజర్ గా హాజరయ్యి మన సమావేశానికి వచ్చి యూనియన్ లో జర్నలిస్టులు కి ఎదురయ్యే పలు అక్రమ కేసులపై ప్రసంగించెదరు. కావున జిల్లా వ్యాప్తంగా జర్నలిస్టులకు ఎదురయ్యే పలు సమస్యలు,అక్రిడేషన్ లు,ఇళ్ల స్థలాలు,హెల్త్ కార్డులు,ఇతరత్ర సమస్యలు,నూతన జిల్లా కమిటీ, నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం పలు అంశాలపై చర్చ గోష్టి నిర్వహిస్తున్నట్లు యూనియన్ వ్యవస్థాపక డరాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని యూనియన్ కి సహకరించి అందరు కలసి కట్టుగా వచ్చి ఈ సమావేశాన్ని విజయవంతం చేస్తారని ఆశిస్తున్నాం. ఈ సమావేశానికి హాజరయ్యే ప్రతి ఒక్కరు ఒకే పేపర్ పై మీ ఆధార్,మీ సంస్థ ఐడి కార్డ్ జిరాక్స్ తీసుకొని దానితో పాటు మీ పాస్ ఫోటో తీసుకొని రావలెను.
**గమనిక,:-** మీటింగ్ అనంతరం మధ్యాహ్నం 1 గంటకు బోజన వసతి ఏర్పాటు చేయనైనది.

# కాంగ్రెస్ జెండా-పేదలకు అండ

- ఇందిరమ్మ రాజ్యంలోని పేదల బతుకులు బాగుపడతాయి..
- పదేళ్ల బిఆర్ఎస్ పల్లెల్లో చేసింది శూన్యం
- కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి చేస్తా
- అధికార పార్టీ అభ్యర్థులు ఉంటేనే అభివృద్ధి సాధ్యం
- దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**దుబ్బాక, వార్త పత్రిక:**దుబ్బాక పట్టణంలో 7, 8, ధర్మాజీపేట వార్డులలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు మద్దతుగా శ్రీనివాస్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు..
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలోనే పేదల బతుకులు బాగుపడతాయని మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని 7,8 ధర్మాజీపేట వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు. దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను గెలిపిస్తే అని రంగాల్లో వెనుకబడిన దుబ్బాక ను అభివృద్ధి బాటలో తీసుకెళ్తారని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. పదేళ్ల కాలంలో దుబ్బాక ను అన్ని రంగాల్లో దోచుకున్నారే తప్ప ప్రజల కు అవసరమైన పనులు చేసిన సందర్భాలు లేవన్నారు. అందుకోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకుంటే దుబ్బాక ను అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తారని ఆయన ప్రజలకు హామీలు ఇచ్చారు. ప్రజలు బిఆర్ఎస్ నాయకులు చెప్పిన మాటలు నమ్మి మోసపోకుండా చేయి గుర్తు కు ఓటు వేసి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షులు నర్మెట ఏసురెడ్డి, కోమటిరెడ్డి పద్మా రెడ్డి,కొత్త మహిపాల్ రెడ్డి,ఖ.భూపతి రెడ్డి, బాస మధు, సోలిపేట ప్రసాద్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు...

# దుండిగల్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ ఐజి పర్యటన



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దుండిగల్ సర్కిల్‌లో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఐజి రాజీవ్ గాంధీ హన్మంత్ జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్‌తో కలిసి గురువారం విస్తృతంగా పర్యటించారు. కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రస్తుతం సూరారం ప్రాంతంలోని అద్దె భవనం నుంచి దుండిగల్‌కు తరలించాలనే ప్రతిపాదనల నేపథ్యంలో, దుండిగల్ సర్కిల్ పరిధిలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాలను ఆయన పరిశీలించారు. కార్యాలయ అవసరాలకు అనుగుణంగా భవన విస్తీర్ణం, సౌకర్యాలు, ప్రజలకు చేరువ, రాకపోకల పరిస్థితులపై అధికారులతో చర్చించారు.
ఈ సందర్భంగా ఐజి రాజీవ్ గాంధీ హన్మంత్ మాట్లాడుతూ, సూరారం ప్రాంతంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యలు, ఇరుకైన రహదారులు ఉండటంతో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో కార్యాలయాన్ని అనువైన ప్రాంతానికి తరలించాలనే ప్రతిపాదనలు వచ్చాయని చెప్పారు.
దుండిగల్ సర్కిల్‌లో ప్రభుత్వానికి చెందిన అనువైన భవనాన్ని పరిశీలించామని, ప్రజలకు సులభంగా చేరువయ్యేలా త్వరలోనే కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సూరారం నుంచి దుండిగల్‌కు తరలించే చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. కార్యాలయ మార్పుతో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా రిజిస్ట్రార్ అశోక్ కుమార్, జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ ఎన్. వెంకటేశ్వర నాయక్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్‌తో పాటు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖకు చెందిన ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# యువ న్యాయవాది పై దాడికి నిరసనగా దుబ్బాక న్యాయవాదుల విధులు బహిష్కరణ



**దుబ్బాక, వార్త పత్రిక:**మొయినాబాద్ శివారులో కేతుపల్లి గ్రామంలో యువ న్యాయవాది స్వప్న పై దాడికి నిరసనగా నేడు సిద్దిపేట జిల్లా దుబ్బాక లో ఉన్న దుబ్బాక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపట్టారు, ఈ సందర్భంగా బార్ సెక్రెటరీ చిటుకుల అశోక్ మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని యువ న్యాయవాది స్వప్న పై జరిగిన దాడికి పాల్పడిన వ్యక్తిపై వెంటనే చట్టరీత్యా చర్యలు తీసుకొని మరోసారి న్యాయవాదులపై దాడులు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టలని కోరారు, ఈ కార్యక్రమంలో ఏ జి పి నాగరాజు రెడ్డి, పోగుల మహేష్,ప్రతాప్ రెడ్డి,వెంకటేశ్ గౌడ్, శ్రీనివాస్, జెడ ఉపేందర్,లింగం, శ్రీరాం రామకృష్ణ ప్రభు, ప్రవీణ్ కుమార్ తదితరు న్యాయవాదులు పాల్గొన్నారు

## మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్






**వార్త ప్రతిక:-మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్ మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తాత్కాలికంగా మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం సీతారాంపురం మార్చడం కొరకు ఆరోగ్య మందిరాన్ని పరిశీలించండం జరిగింది. ప్రస్తుతం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం స్థానం లో 100 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని ప్రజలకు ఇబ్బంది లేకుండా తాత్కాలికంగా మున్సిపాలిటీ మార్కెట్ రోడ్ లో ఆరోగ్య కేంద్రానికి రెండు రోజుల్లో మారుస్తున్నట్లు తెలిపారు.
ఈ కార్యక్రమం లో మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:** ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా ముందుకు సాగుతున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్ అన్నారు. ప్రతిరోజూ తన నివాసంలో నియోజకవర్గం నలుమూలల నుంచి వచ్చిన ప్రజల వినతులను స్వీకరిస్తూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.
కాలనీలు, వార్డుల నుంచి వచ్చిన ప్రజలు తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, గృహనిర్మాణం, పెన్షన్లు, ఆరోగ్యం, ఉపాధి తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వీటిపై ఆయన సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత శాఖల అధికారులకు వెంటనే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని వేగంగా పరిష్కారం చూపడమే తన లక్ష్యమని చెప్పారు. "ప్రజలే నా బలం. వారి సమస్యల పరిష్కారమే నా బాధ్యత" అని స్పష్టం చేశారు.
నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతానని, ప్రతి సమస్యకు న్యాయం జరిగేలా నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల నాయకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో కూన శ్రీశైలం గౌడ్



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:**కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని దండమూడి ఎంక్లేవ్‌లో ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహి ంచిన చతుర్ధ వార్షిక బ్రహ్మోత్సవాల్లో కుత్బు ల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన ఆయన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి కళ్యాణోత్సవం సందర్భంగా పట్టు వస్త్రాలతో భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనడం ఆనందంగా ఉందని, స్వామివారి కృపాకటాక్షాలు భక్తులందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించిన ఆయనను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక కాలనీ వాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రామంబజే రఘు రామంబజే రఘు రాముడొస్తున్నమ్మ రామంబజే

- మన ఊరికొస్తున్నదమ్మ రామంబజే..
- ఆళ్లగడ్డ విగ్రహాల తయారీ కేంద్రం నుండి లక్ష్మీదేవుని పల్లికి విగ్రహాల తరలింపు




**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి 05 :**లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో ఏర్పాటు చేయనున్న గుడి ప్రతిష్ఠాపన కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లలో భాగంగా, ఈరోజు ఆళ్లగడ్డలోని ప్రసిద్ధ విగ్రహాల తయారీ కేంద్రం నుండి శ్రీరాముడు, సీతమ్మ, లక్ష్మణుడు, ఆంజనేయస్వామి, నాగుల విగ్రహాలను లక్ష్మీదేవుని పల్లి గ్రామానికి తరలించడం జరుగుతోంది.విగ్రహాల తయారీ కేంద్రంలో సంప్రదాయ శిల్ప కళా పద్ధతులతో నాణ్యతతో రూపొందించిన ఈ విగ్రహాలను ప్రత్యేక పూజల అనంతరం భక్తి శ్రద్ధలతో ప్రయాణానికి సిద్ధం చేశారు.లక్ష్మీదేవుని పల్లి గ్రామంలో త్వరలో జరగనున్న ప్రతిష్ఠాపన కార్యక్రమానికి ఈ తరలింపు ఒక ముఖ్యమైన ఘట్టమని నిర్వాహకులు తెలిపారు. విగ్రహాల రాకతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం మరింత పుష్కలంగా మారనుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించి నిర్వాహకులు, గ్రామ యువత సమన్వయంతో ఏర్పాట్లు చేస్తూ, విగ్రహాలు సురక్షితంగా గ్రామానికి చేరేలా అన్ని చర్యలు తీసుకుంటున్నారు.

## లక్ష్మీదేవుని పల్లి గుడి అభివృద్ధికి 11 కేజీల గంట ధార్మిక సేవలో ముందున్న అడ్వకేట్ చెంది మహేందర్ రెడ్డి



**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి05:**ధార్మిక సేవాభావంతో ముందుకు వస్తూ అడ్వకేట్ చెంది మహేందర్ రెడ్డి లక్ష్మీదేవుని పల్లి గ్రామంలోని హనుమాన్,శివాలయం--రామాలయం గుడికి 11 కేజీల బరువైన గంటను అందజేస్తున్నారు.నిత్య పూజలు, అభిషేకాలు, ప్రత్యేక ఉత్సవాల సమయంలో ఈ గంట భక్తులకు ఎంతో ఉపయుక్తంగా ఉండనుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గుడి అభివృద్ధికి వస్తువుల రూపంలో ఇలాంటి సహకారం అందించడం విశేషమని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ "వృత్తిపరమైన సేవలతో పాటు, ధార్మిక కార్యక్రమాలకు కూడా తోడ్పాటు అందిస్తున్న అడ్వకేట్ చెంది మహేందర్ రెడ్డి సేవాభావం అభినందనీయం. ఇది ప్రతి ఒక్కరికీ ఆదర్శం" అని ప్రశంసించారు.ఇలాంటి సేవా మనసుతో మరింతమంది ముందుకు రావాలని, మహేందర్ రెడ్డి సహకారం లక్ష్మీదేవుని పల్లి హనుమాన్ శివాలయం--రామాలయం గుడి అభివృద్ధికి శాశ్వతంగా నిలిచిపోతుందని గ్రామ ప్రజలు అభిప్రాయపడ్డారు.చివరగా ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు అడ్వకేట్ చెంది మహేందర్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## అలియాబాద్‌లో కాంగ్రెస్ ఎన్నికల ప్రచార జోరు



**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 5:**మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని అలియాబాద్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి ధరవాత్తి రమేష్ నాయక్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది.ఈ ప్రచార కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల్లో వేగవంతమైన అభివృద్ధి జరగాలంటే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవాల్సిన అవసరం ఉందన్నారు. రాబోయే ఎనిమిదేళ్ల పాటు కాంగ్రెస్ పార్టీ అధికారంలో కొనసాగనుందని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే అభివృద్ధి పనులు వేగంగా జరుగుతాయని తెలిపారు.అలియాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల నిధులు మంజూరు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. ఆ నిధులతో డ్రైనేజీ వ్యవస్థ, రహదారి అభివృద్ధి వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తామని పేర్కొన్నారు. ఆసరా పెన్షన్లు రూ.4000కు పెంపు, ఇళ్లు లేని పేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు వంటి హామీలను ముఖ్యమంత్రి ఇచ్చారని తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో నాయకులు...



**వార్త పత్రిక గండిపేట్:** బండ్లగూడ జాగీర్ పరిధిలోని, గంధంగూడలో, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, యాదయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పద్మావతి పాండు, బిఆర్ఎస్ నాయకులు తలారి పెంటయ్య, తలారి ప్రవీణ్ కు మార్, తలారి ధరం, బాలయ్య, రంగారెడ్డి,శ్యామ్, యాదయ్య, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# సంక్షేమ సంఘాల ఐక్యతతోనే కాలనీల అభివృద్ధి

- బి ఆర్ ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**వార్తపత్రిక, కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 5:**రోడామేస్త్రీ నగర్, వార్డు నెం. 279 పరిధిలోని సుభాష్ చంద్రబోస్ నగర్‌లో నూతనంగా ఏర్పాటైన సంక్షేమ సంఘం కమిటీ సభ్యులు కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ ఎల్పీ విప్ కె.పి. వివేకానంద్‌ను ఆయన నివాస కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కమిటీని అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, కాలనీల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల సమర్థవంతమైన అమలులో ఇటువంటి సంక్షేమ సంఘాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ప్రజల ఐక్యత, సహకారం ఉన్నప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.సుభాష్ చంద్రబోస్ నగర్‌ను ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దేందుకు తన పూర్తి సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. కాలనీలో పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చి సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని తెలిపారు.



ఈ కార్యక్రమంలో మైలారం రాజశేఖర్ (శేఖర్), అంజయ, ఇస్మాయిల్, సంజీవ్, సత్యనారాయణ, యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్ రాజు, వెంకటేష్, రాజు, వినయ్, నవీన్ సాగర్, క్రాంతి, నరేష్ చారి, నరేష్, ఫీరోజ్, మహబూబ్, ఆఫ్రోజ్, కైలాష్, వెంకట్, అరుణ్, అక్కిల్, పవన్, చంద్రమౌళి, విశాల్, చంద్రశేఖర్, నాగరాజ్, ఏజెస్, జహీర్, సల్మాన్, అర్బాజ్, మోలీతో పాటు కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తొమ్మిదోవ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించండి

- మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వందశాతం కేంద్ర ప్రభుత్వ నిదులే
- షాద్ నగర్ మున్సిపాలిటీ తొమిదోవ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న
- బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి05:**షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల సందర్భంగా తొమిదోవ వార్డు బిజెపి అభ్యర్థి ప్యాట అశోక్ కుమార్ కు మద్దతుగా బిజెపి రాష్ట్ర నాయకులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి ఇంటింటి ప్రచారంలో పాల్గొని బిజెపి కి ఓటు వేసి ప్యాట అశోక్ ను గెలిపించాలని తొమిదోవ వార్డు ఓటర్లను కోరడం జరిగింది.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలకు వచ్చే నిధులు వంద శాతం కేంద్రం నిదులే







కాబట్టి ఇక్కడ బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసుకోవచ్చు అని అన్నారు.అందరికి అవకాశం ఇచ్చారు ఈసారి అశోక్ కు అవకాశం ఇచ్చి దీవించాలని అన్నారు. షాద్ నగర్ మున్సిపాలిటీ అయినప్పటినుండి రాష్ట్ర ప్రభుత్వం నిధులు సున్నా అని అన్నారు.ఇక కాంగ్రెస్ ప్రభుత్వం దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు.అబద్దాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ హామీల వైపల్యాలను ఓటర్లకు వివరిస్తూ నరేంద్రమోదీ సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి అశోక్ ను భారీ మెజారిటీతో గెలిపించి తొమిదోవ వార్డును అభివృద్ధి చేసుకోవాలని ఓటర్లను కోరడం జరిగింది.
ఈకార్యక్రమంలో అభ్యర్థి ప్యాట అశోక్,బిజెపి నాయకులు కందూరి మనోహర్ రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, విజయ్ బాస్కర్, అశోక్ గౌడ్, అందాపురం నర్సింహా గౌడ్, చేగు సుధాకర్ అప్ప, మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంత్ రెడ్డి, సర్పంచ్ బోయ అశోక్,అత్తాపురం మహేందర్ రెడ్డి, ఎదిర రాజు, పిట్టల సురేష్,మోటే శ్రీనివాస్, రణదీర్ గౌడ్, ఉప సర్పంచ్ ఇస్నాతి గంగాదర్,అనిల్ కుమార్ గౌడ్,కుడుముల బాల్ రాజ్,నాగరాజు చారి, శివారెడ్డి,సూర్య నాయక్,శివలింగం, కావలి ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి, మల్ చలం రాము, పుట్నాల సాయి కుమార్, నర్సింహా, గణేష్ నాయక్, కడావత్ రాజు నాయక్, దినేష్ రెడ్డి,వంశీ,మరాఠి సురేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక మీద కెసిఆర్ కున్న ప్రేమ రేవంత్ కు ఉంటుందా

- నాడు పట్టణాభివృద్ధి లో వికాసం నేడు వికారం..
- రేవంత్ హయాంలో తెలంగాణ అస్తవ్యస్తం..
- దుబ్బాక లో ఎన్నికల ప్రచారం ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి


**దుబ్బాక, వార్త పత్రిక:**మన దుబ్బాక మీద మన కెసిఆర్ కున్న ప్రేమ సీఎం రేవంత్ రెడ్డికి ఉంటుందా..దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీకి పట్టం కట్టాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పట్టణ ప్రజలకు పిలుపు నిచ్చారు..
రేకుల కుంట ఎల్లమ్మ మల్లిఖార్జున స్వామి దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించి చెల్లాపూర్, మల్లాయిపల్లి లో దుబ్బాక మున్సిపల్ ఎన్నికల ప్రచారంను నిర్వహించారు..
ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..కెసిఆర్ హయాంలోనే పట్టణ, పల్లె వికాసం జరిగిందని, రేవంత్ హయాంలో వికారంగా మారిందన్నారు.. గ్రామాలకు ట్రాక్టర్ లు, స్మశాన



వాటికలు, డంప్ షెడ్ లు, నర్సరీలు, ఇంటింటికి తాగునీరు అందించడం జరిగిందన్నారు..లి కాంగ్రెస్ హయాంలో ట్రాక్టర్ లో డీజిల్ పోయలేని పరిస్థితి దాపురించిందన్నారు.. వ్యవసాయ నియోజకవర్గమైన దుబ్బాక లో మల్లన్న సాగర్ ప్రాజెక్టు తో పాటు కాలువలు నిర్మించుకొని నీళ్లు పారించుకోవడం జరిగిందన్నారు.. రెండేళ్లు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం ఉప కాలువలు కూడా నిర్మించడం లేదని ఆయన విమర్శించారు..
సాధారణ ఎన్నికల్లో అలివికాని హామీలు ఇచ్చి అమలు చేయడంలో రేవంత్ సర్కార్. బొక్క బోర్లా పడిందన్నారు.. ప్రచారం కు వొచ్చే కాంగ్రెస్ నాయకులను మహిళలకు 2500పించిన్, కళ్యాణ లక్ష్మి లో తులం బంగారం, కెసిఆర్ కిట్, రైతు బంధు గురుంచి, 6గ్యారంటీ లపై 420 హామీలపై నిలదీయాలన్నారు. రేవంత్ రెడ్డి కి తెలంగాణ అభివృద్ధి మీద సోయి లేదని, కక్ష సాధింపు రాజకీయాలు చేస్తూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు..కెసిఆర్ కు దుబ్బాక అంటే అమితమైన ప్రేమ ఉందని, కెసిఆర్ తోనే దుబ్బాక అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు..
రెండేళ్ల తర్వాత మన ప్రభుత్వం అధికారం లోకి రావడం ఖాయమని అభివృద్ధి లో ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.. కారు గుర్తుకు ఓటేసి బి ఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు..

# షాద్ నగర్ మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం భాగంగా మూడవ వార్డు లో ఎన్నికల ప్రచారంలో

- ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి






**వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి05:**షాద్ నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు 3వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ షాద్ నగర్ ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో అంకితభావంతో అన్ని వార్డుల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని వెల్లడించారు. మూడవ వార్డుకు సంబంధించి సిసి రోడ్ల నిర్మాణం, కాలువల నిర్మాణం జరిగిందని వివరించారు. ఎన్నికల అనంతరం




అందుబాటులో ఉన్న నిధులతో పెండింగ్లో ఉన్న పనులన్నీ పూర్తి చేస్తామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మరియు మూడవ వార్డు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు 3వ వార్డు ప్రజలు, మహిళలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు

- సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా అవగాహన సదస్సులు
- టేకులపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీలో కీలక ఆదేశాలు



వార్తాపత్రిక:టేకులపల్లి,ఫిబ్రవరి 5 :"పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించడమే పోలీసుల ప్రాథమిక విధి" అని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు పేర్కొన్నారు.గురువారం ఆయన టేకులపల్లి పోలీస్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్లోని రికార్డులను,లాకప్ రూమ్ను మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు.ప్రజల చెంతకే పోలీస్ సేవలు అనంతరం సిబ్బందితో జరిగిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ..డయల్ 100 కాల్ రాగానే స్పందించే వేగంలో మార్పు రావాలని,బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అసాంఘిక శక్తులపై నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో గౌరవం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు.సైబర్ మాయగాళ్లపై యుద్ధం ప్రస్తుతం సమాజంలో పెను సవాలుగా మారిన సైబర్ నేరాల గురించి డిఎస్పి ప్రత్యేకంగా ప్రస్తావించారు.సామాన్యులు తమ కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్ల చేతుల్లో పెట్టకుండా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.అపరిచిత లింకులు,ఓటీపీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి అని అధికారులను ఆదేశించారు.శాంతిభద్రతలే ప్రాధాన్యం:
స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు.వర్టికల్స్ వారీగా సిబ్బంది పనితీరును సమీక్షించిన ఆయన,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే సమయంలో సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యక్తిగత,వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందిం చారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనా రాయణ, ఎస్సై రాజేందర్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆశాలకు అన్ని సంక్షేమ పథకాలు అందాలి

**- 12న జరిగే సార్వత్రిక సమ్మెలో ఆశాలు పాల్గొనండి.**
**సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర**



పత్తికొండ ఫిబ్రవరి5(వార్త పత్రిక):-పత్తికొండ మండలం పుచ్చకాయల మాడ గ్రామం నందు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ముందు ఆశ వర్కర్ల సమావేశం నిర్వహించి 12న జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును డాక్టర్ రాఘవ నాయుడుకు అందించారు. ఈ సమావేశానికి ఆశా వర్కర్ల యూనియన్ మండల నాయకురాలు స్వాతి, అధ్యక్షతన వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన సిఐటియు మండల కార్యదర్శి ఎం. రవిచంద్ర, ఈ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈనెల 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెలో ఆశా కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఆశా కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని 26వేల రూపాయలు కనీస వేతనం ఇవ్వాలని ఆశల నియామకాన్ని ప్రభుత్వమే నిర్వహించాలని ఆరోగ్య రంగానికి జిడిపి లో 6% నిధులు కేటాయించాలిని కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ ని ఆశాలుగా మార్చాలని. సమాన వేతనం, ఇతరసౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణ, అమ్మకాన్ని ఆపాలని. ప్రజా సంపదను కాపాడాలని ఆయన డిమాండ్ చేశారు.లేబర్ కోడ్స్ రద్దుచేయాలని. కార్మిక చట్టాలను పటిష్ఠ పరిచి 29 చట్టాలను పునరుద్ధరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ, కేశమ్మ, నాగవేణి, కొండమ్మ, రంగమ్మ, పుష్ప, వెంకటలక్ష్మి, సునీత, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో మామిడిలో సమగ్ర సస్యరక్షణపై

- వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో శిక్షణ
- పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్









వార్త పత్రిక షాద్ నగర్ ఫిబ్రవరి05:గ్రామాలలో నరసింహారెడ్డి వ్యవసాయ క్షేత్రంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మామిడిలో సమగ్ర సస్యరక్షణపై శిక్షణ ఏర్పాటు చేయడం జరిగింది ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి సురేష్ మాట్లాడుతూ మామిడిలోని నీటి యాజమాన్యం మరియు పురుగులు తెగుళ్ల యాజమాన్యం నివారణ గురించి క్లుప్తంగా వివరించారు అదేవిధంగా డ్రిప్ ద్వారా మొక్కకు సమయాన స్ఫూర్తిని బట్టి నీటిలో ఎంత పరిమాణంలో ఇవ్వాలి అదే విధంగా మైక్రో న్యూట్రియన్స్ ఎప్పుడు వాడాలో.మరియు పశువుల ఎరువు వాడకం పైన దాని విలువ గురించి రైతులకు వివరించారు అదేవిధంగా మామిడి కోత సమయంలో పాటించాల్సిన మెలకువలు మార్కెట్ చేసేటప్పుడు నాణ్యత ప్రమాణాలు ప్రాముఖ్యతను గురించి వివరించారు మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులు వినియోగించుకునే రాయితీలను వాటి సబ్సిడీలను రైతులకు అగ్రనమిస్ సుబ్బారావు మాట్లాడుతూ డ్రిప్పు వినియోగము ఎరువుల విధానము డ్రిప్ సిస్టం మెయింటెనెన్స్ ఆసిడ్ ట్రీట్మెంట్ పంటలమొక్కలకు ఎంత మోతాదులో నీరు అందించాలో దాని గురించి క్లుప్తంగా వివరించారు తర్వాత శశిధర్ (ఏటిజిసి) మాట్లాడుతూ మామిడి తోటలో పండు ఈగ చేసే నష్టాన్ని వివరిస్తూ దాని ఏ విధంగా అధిగమించాలో దాని యొక్క నష్టాన్ని మరియు దాన్ని ఎలా సమర్థవంతంగా నివారించాలి మార్కెటింగ్ లో వచ్చే పంట నష్టాల గురించి వివరించారు. తర్వాత ఫ్రూటెక్ సొల్యూషన్ నుంచి ప్రభు మాట్లాడుతూ మామిడిలో పండుగ నుండి నష్టాన్నివివరించారు ఫ్రూట్ కవర్ యొక్క ఉపయోగం మరియు రాయితీ ద్వారా అందిస్తున్నారని చెప్పారు చివరగా జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ అధికారి మాట్లాడుతూ ఫ్రూట్ కవర్ ద్వారా ఎంత ఉపయోగ వివరిస్తూ సబ్సిడీపై ఎకరాకు ఎనమిది వేలు కవర్లు యాభై శాతం రాయితీపైన ఇస్తున్నామని రైతులు వినియోగించుకోవాలని చెప్పారు ఇప్పుడు పూత సమయంలో దాదాపు అరవై శాతం పూత వచ్చిన తర్వాత కొద్దికొద్దిగా నీరు అందించాలని ఐదు సంవత్సరాలు దాటిన తోటకు ఇరవై నుంచి ముప్పై గంపల పశువుల ఎరువు కచ్చితంగా వేయాలని మరియు బోరాన్ జింక్ మెగ్నీషియం సూక్ష్మతాధువులు కూడా స్ప్రే చేయాలని వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉద్యాన మరియు పట్ట పరిశ్రమ శాఖ అధికారి కే సురేష్ మరియు అగ్రనమిస్టూ సుబ్బారావు ఏ టిజిసి శశిధర్ ఫ్రూటెక్ సొల్యూషన్ ప్రభు మరియు ఉద్యాన అధికారి హిమబిందు హెచ్ ఈ వోలు రుక్మిణి రాజేష్ సీతారాం. మరియు వివిధ మండలాల నుండి అధిక సంఖ్యలో మామిడి రైతులు పాల్గొనరు.

# కార్మిక హక్కులను కాలరాసే'నాలుగు లేబర్ కోడ్లను'రద్దు చేయాలి

- నేడు టేకులపల్లిలో జరిగే జేఏసీ సదస్సును జయప్రదం చేయండి
- ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ పిలుపు




వార్తాపత్రిక:టేకులపల్లి:ఫిబ్రవరి 5 :కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికులు దశాబ్దాల కాలంగా పోరాడి సాధించుకున్న హక్కులను తుంగలో తొక్కుతూ,కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా 'నాలుగు లేబర్ కోడ్లను' తీసుకువచ్చిందని ఐఎఫ్టీయూ రాష్ట్ర నాయకులు డి.ప్రసాద్ ధ్వజమెత్తారు. గురువారం టేకులపల్లిలో జరిగిన ఐఎఫ్టీయూ ఏరియా కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, ఈ నెల 6వ తేదీన శుక్రవారం టేకులపల్లిలో నిర్వహించనున్న జేఏసీ సదస్సును కార్మికులందరూ వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 44 చట్టాల స్థానంలో తెచ్చిన 29 చట్టాలు వాటిని కుదించి మరల వీటి స్థానంలో 2019 లో కొత్తగా నాలుగు కార్మిక చట్టాలు తెచ్చింది ఈ నాలుగు కోడ్ల వల్ల కార్మిక వర్గానికి జరిగే నష్టాలను వివరించారు.
వేతన కోడ్:కనీస వేతనంపై స్పష్టత లేకుండా చేసి,కార్మికుల శ్రమ దోపిడీకి దారి తీస్తుంది.పారిశ్రామిక సంబంధాల కోడ్ 300 మంది లోపు కార్మికులున్న పరిశ్రమలను ఎప్పుడైనా మూసివేసేందుకు,కార్మికులను తొలగించేందుకు యజమానులకు స్వేచ్ఛనిస్తుంది.ఇది ఉద్యోగ భద్రతను పూర్తిగా దెబ్బ తీస్తుంది.సామాజిక
**భద్రతా కోడ్:** పీఎఫ్,ఈఎస్ఐ వంటి ప్రయోజనాలను నీరుగార్చి,కార్మికుల భవిష్యత్తును అంధకారం చేస్తుంది.వృత్తి భద్రత,ఆరోగ్య కోడ్:ఎనిమిది గంటల పని దినాన్ని పన్నెండు గంటలకు పెంచే వెసులుబాటు కల్పిస్తూ కార్మికులను కట్టుబానిసలుగా మారుస్తుంది.

**ప్రధాన డిమాండ్లు:**

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలి.నూతన వ్యవసాయ చట్టాలను,విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలి.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను ఆపాలి.

**కార్మికులకు విజ్ఞప్తి:**ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెకు సన్నాహకంగా జరుగుతున్న ఈ జేఏసీ సదస్సులో సింగరేణి,గ్రామ పంచాయతీ,హమాలీ,మిషన్ భగీరథ, శ్రీఆశా,అంగన్వాడీ,మధ్యాహ్న భోజన పథక కార్మికులు మరియు అసంఘటిత రంగ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, కేంద్ర ప్రభుత్వానికి తమ నిరసన గళాన్ని వినిపించాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు మూడ్ బిచ్చు,బోడ మంచ,కానుగుల వెంకన్న, గుగులోత్ రామారావు,మేకల వినోద్,కత్తుల ఎర్రయ్య, రత్నాచారి,బానోత్ బాలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యమే మహా భాగ్యం అనేది ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి

- నేత్రాలు ఆరోగ్యం లో ప్రధానం వాటిని కాపాడు కోవాలి
- సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎల్గన్ ప్రభాకర్ గౌడ్



వార్త పత్రిక , రాజేంద్రనగర్, డిసెంబర్ 05 : ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అలాగే మానవ శరీరంలో కళ్లకు ఎంతో ప్రాధాన్యత ఉందని వాటిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఏల్గని ప్రభాకర్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామంలో గురువారం శంషాబాద్ శాలిని ఐ హాస్పిటల్ సహకారంతో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గ్రామ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని వృద్ధులు యువకులు, వృద్ధులు, మహిళలు, పెద్ద ఎత్తున ఉచిత ఇంటి వైద్య శిబిరంలో పాల్గొని వైద్యుల సలహాలు తీసుకున్నారు. కళ్ళ ఇబ్బందులు ఉన్న వారికి వైద్యులు తగిన సలహాలు ఇస్తూ మందులు కళ్ళజోళ్ళు అందజేశారు. సందర్భంగా గ్రామ సర్పంచ్ ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ శంషాబాద్ శాలిని ఐ హాస్పిటల్ వారు సుల్తాన్ పల్లి గ్రామంలో ఉచిత కంటి వైద్యం శిబిరం నిర్వహించి పలువురికి ఉచిత మందులు కళ్లద్దాలు అందజేయడం జరిగిందని ఇది అభినందనీయమన్నారు. గ్రామం తరపున గ్రామ ప్రజలు తరఫున శాలిని కంటి ఆసుపత్రి వైద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. రాబోయే రోజుల్లో కూడా గ్రామంలో మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామ ఉపసర్పంచ్ దండు శివకుమార్, గ్రామ కార్యదర్శి ప్రదీప్, వార్డు సభ్యులు నర్సింగ్ ముదిరాజ్, నాయకులు తేరుపల్లి సిద్దయ్య, తే రుపల్లి జనార్ధన్, మైలారం రాజు, దిలీప్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలానికి ఇరుముడితో శివ స్వాముల పాదయాత్ర



తుగ్గలి ఫిబ్రవరి 5 (వార్త పత్రిక):- మహిమానిత పుణ్యక్షేత్రమైన శ్రీ శ్రీశైల క్షేత్రానికి శివ స్వాములు ఇరుముడితో పాదయాత్రగా బయలుదేరి వెళ్లారు. తుగ్గలి మండల కేంద్రంలోని శివ స్వాములు 41 రోజులు ఉపవాస దీక్షతో శివమాలను ధరించి గురువారం రోజు స్థానిక యాగంటి ఈశ్వర ఆలయంలో ఇరుముడి ధారణ చేశారు. మొదటగా శివాలయంలో శివ స్వాములు భక్తి శ్రద్ధలతో శివలింగానికి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, నిర్వహించారు. శివ స్వాములు గోత్ర నామాలతో పూజలు నిర్వహించి ఇరుముడి బస్తాల్లో మల్లికార్జున స్వామికి సంబంధించిన పూజా సామాగ్రి పసుపు, కుంకుమ, గంధం, విభూతి, కర్పూరం, టెంకాయలు, బియ్యం, బిల్వదళాలు, తో పూజలు నిర్వహించి ఇరుముడి పూజ కార్యక్రమాన్ని గురు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఆరువ హరిచంద్ర స్వామి, చిప్ప గిరి రాముస్వామి, బంగారి రంగనాయకుల స్వామి, పులికొండ తదితర స్వాములు పాద యాత్రగా బయలుదేరుతున్న శివ స్వాములకు కుటుంబ సభ్యులు గ్రామస్తులు వీడ్కోలు పలికారు.

# క్యాంట్ ఒలింపియాడ్లో విజయ దుందుభి మ్రోగించిన మైలర్ దేవ్ పల్లి శ్రీ చైతన్య టెక్నో పాఠశాల విద్యార్థులు

- మెడల్స్ సాధించిన విద్యార్థులను అభినందించి

పాఠశాల ప్రిన్సిపాల్ సుజాత సేబాస్టియన్





వార్త పత్రిక, శంషాబాద్,విద్యార్థులు:-జాతీయ స్థాయి క్యాట్ (నాలెడ్జి అస్మెంట్ టెస్ట్) ఓలింపియాడ్ పరీక్షలో అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాల కీర్తిని నలుదిశలా చాటారు.2025-26 విద్యా సంవత్సరానికి గాను నిర్వహించిన క్యాట్ లెవెల్-2 ఫలితాల్లో మొత్తం 11 మంది విద్యార్థులు విజేతలుగా నిలవగా అందులో నలుగురు విద్యార్థులు విజేతలుగా నిలిచి నగదు బహుమానం,గోల్ట్ మెడల్స్,మరియు మెరిట్ సర్టిఫికెట్స్ గెలుచుకున్నారు.మిగిలిన 7మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్,మెరిట్ సర్టిఫికెట్లు సాధించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల ప్రిన్సిపల్ సుజాత సెబాస్టియన్ విద్యార్థులను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం ప్రిన్సిపాల్ సుజాత సేబాస్టియన్ మాట్లాడుతూ జాతీయస్థాయి పురస్కారం అందుకున్న విద్యార్థులను ఆమె అప్రిషెట్ చేసి అభినందించారు.ప్రతి విద్యార్థి పోటిపడి చదివి మెరిట్ సంపా దించాలని విద్యార్థులను ఉత్తేజపరిచారు.ఈకార్యక్రమంలో పిన్సిపల్ సుజాత సెబాస్టియన్,డీన్ శ్రీరాములు, బలింపియాడ్ ఇన్ ఛార్జ్ మహేశ్వర్,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# దార నర్సమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించినా

- మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్



వార్త ప్రతిక:-మరిపెడ :మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం అబ్బాయి పాలెం గ్రామంలో.అనారోగ్య సమస్యతో బాధపడుతూ మృతి చెందిన.. దార నర్సమ్మ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించిన.డోర్నకల్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు పట్టణ అధ్యక్షులు ఉప్పుల నాగేశ్వరరావు అయూబ్ పాష పేపర్ శీను, తదితరులు పాల్గొన్నారు

# కౌన్సిలర్ గా గెలిపిస్తే ఆడపడుచు వివాహానికి రూ.25016 నజరానా




సుల్తానాబాద్ :మున్సిపాలిటీ ఎన్నికల్లో 9వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా తనను గెలిపిస్తే ఆడపడుచు వివాహానికి రూ.25016 నగదు అందజేస్తానని అవార్డు ఏఐఎఫ్బి అభ్యర్థి గొట్టం మహేష్ వెల్లడించారు. గురు వారం తన నివాసంలో మీడియా సమా వేశం నిర్వహించి అందుకు సంబంధించిన బాండ్ పేపర్ను విడుదల చేశారు. తాను 9వ వార్డు కౌన్సిలర్ గా గెలిచిన తర్వాత ఆడపడుచు పెళ్లికి మేనమామ కట్నంగా రూ.25016 అందజేయడంతోపాటు ఆడబిడ్డ ప్రసవిస్తే రూ.10016, మగ బిడ్డ ప్రసవిస్తే రూ.5016 అందజేస్తామన్నారు. ఒకవేళ మాట తప్పితే తక్షణమే కౌన్సిలర్ పదవికి రాజీనామా చేస్తానని బాండ్ పేపర్లో వెల్లడించారు. మరో ఐదు రోజులపాటు కొనసాగనున్న ప్రచారంలో బాండ్ పేపర్ తోనే ఇంటింటికి వెళ్లి ప్రచారం చేస్తానని సదరు అభ్యర్థి మహేశ్వర్ వెల్లడించారు.

## వాస్తు ప్రకారం వీటిని ఫాలో అయితే సంపద వస్తుంది. అవుతున్నారో లేదో ఒకసారి చూసుకోండి



వాస్తు ప్రకారం అన్నింటినీ అనుసరిస్తున్నప్పటికీ సంపద రావడంలేదని, దోషాలు ఉన్నాయేమో, ఎందుకు ధనవంతులం కాలేకపోతున్నామంటూ చాలామంది బాధపడుతుంటారు. కానీ వాస్తు అంతా బాగున్నప్పటికీ కొన్ని కొన్ని చిన్న చిన్న చిట్కాలకు తప్పనిసరిగా పాటిస్తుండాలి. వీటివల్ల ధననష్టం కలగకుండా, విభేదాలు తలెత్తకుండా , అనుకున్న పనులు జరుగు తుం టాయి. ఈ ప్రకారం మనం పాటించాల్సిన చిట్కాలు ఏమిటి అనే వివరాలను తెలుసు కుం దాం.ఉదయం ఇంటిని శుభ్రం చేసిన తర్వాత పసుపును నీటిలో కరిగించాలి.ఆ నీటిని తమల పాకుతో ఇల్లంతా చల్లాలి.ఇలాగే గంగాజలం కూడా చల్లాలి.దీనివల్ల ప్రతి కూల శక్తులు పోవడంతోపాటు వాస్తు దోషాలు కూడా పోతాయి.ఆధ్యాత్మిక పుస్తకాలు తప్పుడు దిశలో ఉండకూడదు.ఇవి ఎప్పుడూ కూడా ఇంటికి పడమర వైపు ఉండాలి.పరుపులోకి, దిండు కింద పెట్టడం చాలా అశుభం.ఇంట్లో క్రమం తప్పకుండా ఆవునెయ్యితో దీపం వెలిగించాలి.
గంటను కూడా ప్రతిరోజు మోగించాలి.దీనివల్ల వ్యతిరేక శక్తులున్నీ బయటకు వెళ్ళిపోతాయి. ఇంట్లో శంఖాన్ని ఊదడంవల్ల దురదృష్టం తొలగిపోతుంది.దేవుడి పటాలకు పెట్టిన పూలు తీసేసి కొత్తపూలు పెట్టాలి.వాస్తు ప్రకారం ఇంట్లో ప్లాస్టిక్, ఎండిపోయిన పువ్వులు ఉండకూడదు.వాటిని ఇంటినుంచి తీసేయాలి. కుండీలో పువ్వులు ఎండిపోతే కొత్త మొక్కలు నాటి.ఈశాన్యంలో తులసి మొక్కను నాటాలి .ప్రతిరోజు సాయంత్రం స్వచ్ఛమైన నెయ్యి దీపాన్ని వెలిగించాలి.తులసీదేవి అంటే లక్ష్మీదేవి స్వరూపం.చీపురు పెట్టే స్థలంలో బరువైన వస్తువు ఉండకూడదు.చీపురుకు కాలు తగు లుంటే ధన నష్టం కలుగుతుంది.చీపురును తలుపు దగ్గర పెట్టకూడదు. దీనివల్ల వాస్తు దోషం కలుగుతుంది.ఇంట్లో గోడలకు ఆహ్లాద కరమైన ఫొటోలు ఉండాలి.ఇలా చేస్తే మానసిక సమస్యల నుంచి బయటపడతారు.అయితే హింసాత్మక చిత్రాలు ఉండకూడదు.
రాత్రివేళ నిద్ర పట్టకపోతే వారు దక్షిణం వైపు పడుకోవాలి.ఇలా చేస్తే ఆ వ్యక్తి స్వభావంలో మార్పు వచ్చి నిద్రలేమి తొలగిపోతుంది.ప్రధాన తలుపుకు అశోక చెట్లను ఇరువైపులా నాటాలి.ఈశాన్యంలో చెత్త పేరుకుపోకుండా చూడాలి.భారీవస్తువులు, యంత్రాలు ఉంచ కూడదు. ఈశాన్యం మూలలో స్ఫటిక శ్రీయంత్రాన్ని ప్రతిష్టించాలి.ఇది వాస్తు దోషాలను పోగొడుతుంది.

## ఫిబ్రవరి 13 నుంచి 6 రాశులు ధనవంతులవుతున్నారు



ఈనెల 13వ తేదీన జ్యోతిష్యం ప్రకారం చాలా కీలకమైన రోజు. ఆరోజు గ్రహాలకు అధిపతి అయిన సూర్య భగవానుడు కుంభరాశిలోకి ప్రవేశి స్తున్నాడు. దీనికి అధిపతి శనిదేవుడు. ఈ ప్రభావంతో కొన్ని రాశులు జీవితంలో ఎన్నడూ పొందని అద్భుతమైన ప్రయోజనాలను పొందుతున్నారని, అంతేకాకుండా సమాజంలో గౌరవం, హోదా దక్కుతుందని జ్యోతిష్య పండితులు తెలియజేస్తున్నారు. ఏయే రాశులకు ఏవిధంగా కలిసిరానుందనే వివరాలను తెలుసుకుందాం.సింహ రాశివ్యాపారాలు చేసేవారికి మంచి లాభాలున్నాయి. దాంపత్య జీవితంలో ఉన్నవారు సంతోషంగా ఉంటారు. భవిష్యత్తుకు సంబంధించి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తారు. వీరికి కెరీర్ చాల కొత్తగా ప్రారంభమవుతుంది.ధనుస్సు రాశిసమావేశాల్లో పాల్గొనేవారికి సమాజంలో పేరు ప్రతిష్టలు లభిస్తాయి. విద్యార్థులు మానసికంగా చాలా దృఢంగా ఉంటారు. ఆర్థికంగా వీరికి అనేకరకాల మేలు కలుగుతుంది. ఆత్మవిశ్వాసం రెట్టింపు అవుతుంది.కుంభ రాశినాయకత్వ లక్షణాలు పెరుగుతాయి. ఈ సమయం అనుకూలంగా ఉంటుంది. పనుల్లో కీలకమైన బాధ్యతలు స్వీకరిస్తారు. వ్యాపారాలు చేయాల నుకునేవారికి ఈ సమయం బాగా కలిసివస్తుంది. సూర్యుడు, శని ప్రభావంతో వీరికి ఊహించనిస్థాయిలో లాభాలుంటాయి.తులా రాశిమీడియా, మార్కెటింగ్, డిజైన్, కళలకు సంబంధించిన రంగాల్లో ఉన్నవారు మంచి ప్రయోజనాలు పొందుతారు. విద్యార్థులకు చదువు బాగా అబ్బుతుంది. ప్రేమ జీవితంలో ఉన్న వారికి అన్నీ కలిసివస్తాయి. పనితీరుకు ఉద్యోగులు ప్రశంసలు అందుకుంటారు. ఈ రాశివారికి అనేక ప్రయోజనాలు దక్కుతాయి.
మేష రాశిఉద్యోగస్థులకు వేతనాలు పెరుగుతాయి. అదనంగా ఆదాయం సమకూరుతుంది. సీనియర్ల నుంచి జూనియర్లకు కార్యాలయాల్లో మద్దతు లభిస్తుంది. వ్యాపారస్తులకు లాభాలున్నాయి.మిథున రాశిపెండింగ్ పనులన్నింటినీ పూర్తిచేస్తారు. చేసే పనిలో పదోన్నతి ఉంది. ప్రయాణాలు చేసేవారికి మంచి లాభాలు కలుగుతాయి. సూర్యుడి ప్రభావంతో ఈ రాశివారికి అదృష్టం రెట్టింపు అవుతుంది.

## ఓలా, ఉబర్, ర్యాపిడోకు షాక్.. మార్కెట్ లోకి ఎంట్రీ




దేశవ్యాప్తంగా టాక్సీ సేవల రంగంలో కీలకమైన మార్పుకు తెరలేపింది కేంద్ర ప్రభుత్వం. డ్రైవర్లపై కమిషన్ భారాన్ని తొలగిస్తూ, వారినే భాగస్వాములు చేసే ఉద్దేశంతో ప్రారంభమైన 'భారత్ టాక్సీ ' రైడ్-హైలింగ్ ప్లాట్‌ఫామ్ మూడు సంవత్సరాల్లో దేశమంతా విస్తరిస్తుందని కేంద్ర హోంమంత్రి, సహకార మంత్రి అమిత్ షా ప్రకటించారు. న్యూఢిల్లీలో ఈ సహకార ఆధారిత టాక్సీ సేవను అధికారికంగా ఆయన ప్రారంభిం చారు. ఇప్పటివరకు ఓలా, ఉబర్ వంటి ప్రైవేట్ యాప్ లలో డ్రైవర్లు భారీ కమిషన్లు చెల్లిస్తూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి తెలిసిందే. ఈ నేపథ్యంలో జీరో కమిషన్, నో సర్జ్ ప్రైసింగ్, డ్రైవర్‌కి లాభాల్లో వాటా అనే సూత్రాలతో భారత్ టాక్సీ ముందుకొచ్చింది. ఈ ప్లాట్‌ఫా మ్‌లో డ్రైవర్లు కేవలం సేవాప్రదాతలే కాదు... యజమానులే.భారత్ టాక్సీని మల్టీ-స్టేట్ కోఆపరేటివ్ సొసైటీ యాక్ట్, 2002 కింద నమోదు చేశారు. ఇందులో చేరే డ్రైవర్లను 'సారథులు'గా పిలుస్తారు. యాప్ ద్వారా వచ్చిన ఆదాయం నేరుగా డ్రైవర్ల ఖాతాలోకి చేరుతుంది. మధ్యలో కమిషన్లు, కట్‌లు ఉం డవు. ఇదే ఈ మోడల్‌కు ప్రధాన ఆకర్షణ. పైలట్ ప్రాజెక్టుగా ఢిల్లీ-ఎన్‌సీఆర్, గుజరాత్‌లో ప్రారం భమైన ఈ సేవకు మంచి స్పందన లభిం చింది. ఇప్పటికే మూడు లక్షలకుపైగా డ్రైవర్లు, లక్షకు పైగా వినియోగదారులు నమోదు అయ్యారు. రోజుకు సగటున 10 వేల కుపైగా రైడ్లు పూర్తవుతున్నాయని అధికారులు తెలిపారు. ఇప్పటివరకు డ్రైవర్లకు రూ.10 కోట్లకుపైగా ఆదాయం పంపిణీ అయినట్లు వెల్లడించారు.డ్రైవర్లకు సామాజిక భద్రతభారత్ టాక్సీ మరో ప్రత్యేకత డ్రైవర్లకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలు. ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, పెన్షన్ తరహా పొదుపు పథకాలు, అత్యవసర సహాయం వంటి సదుపాయాలు ఇందులో భాగంగా ఉంటాయి. "సహకారమే బలమైన ఆర్థిక శక్తి" అన్న నినాదంతో ఈ యాప్‌ను విస్తరిస్తున్నామని అమిత్ షా తెలిపారు.మూడు సంవత్సరాల్లో దేశమంతాకాశ్మీర్ నుంచి కన్యాకుమారి స్పష్టం చేసింది.

## ఫిబ్రవరి 12న జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

- ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపు
- గోడపత్రికలను విడుదల చేసిన నాయకులు





**వార్త పత్రిక, రాజేంద్రనగర్, డిసెంబర్ 05 :**నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న దేశ వ్యాప్త జరుగుతున్న సార్వత్రిక కార్మిక సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పిలుపునిచ్చారు శంషాబాద్ మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి మండల కార్యదర్శి నర్రగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభువులతో కలిసి ఆయన గోడపత్రికలను విడుదల చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లోకి మార్చి చట్టాలను నిర్వీర్యం చేయడానికి వ్యతిరేకిస్తూ దేశంలోని అఖిలభారత కార్మిక సంఘాలు అన్ని కలిసి ఐక్యంగా ఈ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలిపారు.వ్యవసాయ నల్ల చట్టాలను తెచ్చి వ్యవసాయ రైతులు తీవ్రంగా దెబ్బతీసిన మోడీ ప్రభుత్వం విద్యుత్తు నూతన చట్టాలతో వినియోగదారులపై ప్రజలపై తీవ్రమైన భారాలు మోపడాని ఏఐటియు సిఐటియు సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఆయన తెలిపారు.దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోతున్న అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని ఆయన విమర్శించారుదేశంలో కార్పొరేటు పెట్టుబడిదారుల దోపిడీ అధికమైందని అన్నారు.ఆయన కోరారు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు రైతులు వ్యవసాయ కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పర్వతాలు పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్ యాదగిరి సిపిఐ శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు మండల కార్యదర్శి గిలకరాజు నరేష్ నాయక్ భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## ప్రజలకు జవాబుదారీగా ఉండాలి: ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు

- సైబర్ నేరాల నియంత్రణే లక్ష్యంగా అవగాహన సదస్సులు
- టేకులపల్లి పోలీస్ స్టేషన్ తనిఖీలో కీలక ఆదేశాలు



**వార్తాపత్రిక:టేకులపల్లి,ఫిబ్రవరి 5 :**"పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కిన బాధితుడికి న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని కలిగించడమే పోలీసుల ప్రాథమిక విధి" అని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు పేర్కొన్నారు.గురువారం ఆయన టేకులపల్లి పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను,లాకప్ రూమ్‌ను మరియు పరిసరాలను నిశితంగా పరిశీలించారు.ప్రజల చెంతకే పోలీస్ సేవలు
అనంతరం సిబ్బందితో జరిగిన సమావేశంలో డిఎస్పి మాట్లాడుతూ..డయల్ 100 కాల్ రాగానే స్పందించే వేగంలో మార్పు రావాలని,బ్లూ కోల్ట్స్ మరియు పెట్రోలింగ్ సిబ్బంది ఎల్లప్పుడూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ అసాంఘిక శక్తులపై నిఘా ఉంచాలని ఆదేశించారు.ప్రజల రక్షణ కోసం నిరంతరం శ్రమించే పోలీసు వ్యవస్థ పట్ల ప్రజల్లో గౌరవం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు.సైబర్ మాయగాళ్లపై యుద్ధం ప్రస్తుతం సమాజంలో పెను సవాలుగా మారిన సైబర్ నేరాల గురించి డిఎస్పి ప్రత్యేకంగా ప్రస్తావించారు.సామాన్యులు తమ కష్టార్జితాన్ని సైబర్ నేరగాళ్ల చేతుల్లో పెట్టకుండా గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి.అపరిచిత లింకులు,ఓటీపీల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి అని అధికారులను ఆదేశించారు.శాంతిభద్రతలే ప్రాధాన్యం:
స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ఉక్కుపాదం మోపాలని,పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని తెలిపారు.వర్టికల్స్ వారీగా సిబ్బంది పనితీరును సమీక్షించిన ఆయన,విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే సమయంలో సిబ్బంది ఎదుర్కొంటున్న వ్యక్తిగత,వృత్తిపరమైన సమస్యలను అడిగి తెలుసుకుని,వాటి పరిష్కారానికి సానుకూలంగా స్పందించారు.ఈ తనిఖీ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ,ఎస్సై రాజేందర్ మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రాయలసీమ ప్రయోజనాల కోసమే వైఎస్సార్సీపీ పోరుబాట

**- మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ**





**నంద్యాల ఫిబ్రవరి 5 ( వార్త పత్రిక):-**నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి , యువజన విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి , నియోజకవర్గం సమన్వయకర్త ధార సుధీర్ ఆధ్వర్యంలో జరిగిన రాయలసీమ ప్రాంత ప్రజల హక్కులు, ప్రయోజనాల రక్షణ కోసమే వైఎస్సార్సీపీ పోతిరెడ్డిపాడు సమీపంలోని పోతులపాడు గ్రామంలో వైఎస్ఆర్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ సభకు హాజరైన పెద్దలు మాజీ మంత్రి శ్రీ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి , వైఎస్ఆర్ పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి , మాజీ మంత్రివర్యులు బుగ్గన రాజేంద్రనాథ్ ,కాకాని గోవర్ధన్ రెడ్డి మరియు నంద్యాల,కర్నూలు, అనంతపురం,చిత్తూరు తిరుపతి, కడప, అన్నమయ్య నెల్లూరు,ప్రకాశం,ఒంగోలు జిల్లాల వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, శాసనమండలి సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.
రాయలసీమ ప్రాంతానికి అన్యాయం చేయడం అలవాటుగా మారిందని వైఎస్ఆర్ పార్టీ పెద్దలు తీవ్రంగా విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తయితే సీమ జిల్లాలతో పాటు ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో కూడా తాగునీరు, సాగునీటి సమస్యలు శాశ్వతంగా పరిష్కారమవుతాయని తెలిపారు.
రాయలసీమ రైతుల ఇక్కట్లను పూర్తిగా తొలగించాలనే సంకల్పంతోనే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.3 వేల కోట్లతో రాయలసీమ ఎత్తిపోతల పథకానికి శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు. ఇప్పటికే ఈ పథకంలో 80 శాతం పనులు పూర్తయ్యాయని, చివరి దశలో ఉండగానే రాజకీయ దురుద్దేశాలతో పనులను అడ్డుకున్నారని ఆరోపించారు.
వైఎస్ జగన్‌కు పేరు వస్తుందనే భయంతోనే చంద్రబాబు తన అనుచరులతో గ్రీన్ ట్రిబ్యునల్‌లో ఫిర్యాదులు చేయించి పనులు నిలిపివేయించారని మండిపడ్డారు. ఈ చర్యతో సీమ రైతుల నోట్లో మట్టి కొట్టినట్టయిందని అన్నారు.
రాయలసీమ అభివృద్ధిని అడ్డుకున్న చంద్రబాబును సీమ ప్రజలు ఎప్పటికీ క్షమించరని హెచ్చరించారు.
రాబోయే రోజుల్లో రాయలసీమ హక్కుల కోసం వైఎస్సార్సీపీ ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుందని స్పష్టం చేశారు.

## కేంద్ర బడ్జెట్ లో రాష్ట్రానికి నిధులు శూన్యం

- సిపిఎం సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి



**తుగ్గలి ఫిబ్రవరి 5 ( వార్త పత్రిక):-**కేంద్ర బడ్జెట్లో రాష్ట్రానికి కేటాయించిన నిధులు శూన్యమని మాజీ ఎమ్మెల్యే ఈశ్వర్ రెడ్డి కుమారుడు, సిపిఎం సీనియర్ నాయకులు ఎర్రగుడి భాస్కర్ రెడ్డి అన్నారు. గురువారం జీ. ఎర్రగుడి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2026/27 ఆర్థిక సంవత్సరానికి ఆర్థిక శాఖామంత్రి నిర్మలా శీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్ అని ఆరోపించారు. సామాజిక న్యాయం అన్న భావన కేంద్ర ప్రభుత్వ ఆర్థిక విధానాలలో ఎక్కడా కనిపించలేదు అన్నారు. మాటలలో సబా కాసాథ్ విధానాలలో కొద్ది మందికే సౌకర్యం, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీలకు యీ బడ్జెట్లో ఎలాంటి ఆధారము లేదన్నారు. కనీస మద్దతు ధరకి చట్టబద్ధ హామీపై ఒక్క మాట లేదన్నారు. ఎరువుల సబ్సిడి తగ్గింపు, వ్యవసాయ పెట్టుబడుల స్తబ్ధత రైతులను మరింత అప్పులలోకి నెట్టే ప్రమాదము ఉందన్నారు.వ్యవసాయ సంక్షోభాన్ని పరిష్కరించే మార్గము యీ బడ్జెట్ లో ఏ కోశాన కనిపించడం లేదన్నారు. రైతులను, కార్మికులను, పేదలను పూర్తిగా విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు.ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ గాని, విభజన హామీలలో కాని, ఏ ఒక్కటి అమలుకు నోచుకోలేదన్నారు.పోలవరం జాతీయ ప్రాజెక్టుకు రూ.21 వేల కోట్లు అవసరము వుండగా కేవలము రూ.300 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారని తెలిపారు.
చంద్రబాబు నాయుడు 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తానని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడానికి తప్ప మరొకటి లేదన్నారు.
రైతులు ఆత్మహత్యలు నివారించడానికి స్వామినాధన్ కమీషన్ సిఫార్సులు, ఇంప్లిమెంట్ కోసము బడ్జెట్ లో కేటాయించలేదని, రైతాంగాన్ని పూర్తిగా విస్మరించారని, విద్య, వైద్య రంగాన్ని నిర్లక్ష్యం చేశారని తెలిపారు.తెలుగుదేశం యం.పి.ల ప్రోద్బలంతో కొనసాగుతున్న మోదీ ప్రభుత్వాన్ని చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని విమర్శించకపోగా, పొగడ్తలతో ముంచెత్తడము హాస్యాస్పదంగా వున్నదన్నారు. ఇది ముమ్మాటికి కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని దీనిని ప్రజలందరు వ్యతిరేకించాలని ఆయన కోరారు. విలేకరుల సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి శ్రీ రాములు సిపిఎం నాయకులు కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## లాభమొచ్చినా, నష్టమొచ్చినా పన్ను కట్టాల్సిందే




బడ్జెట్ 2026--27 ప్రసంగంలో భాగంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ఒక ప్రకటన స్టాక్ మార్కెట్‌ను ఒక్కసారిగా షాక్‌కు గురి చేసింది. డెరివేటివ్స్ ట్రేడింగ్‌పై విధించే సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్ భారీగా పెంచుతున్నట్లు ఆమె ప్రకటించగానే మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.ఈ ప్రకటన వెలువడిన వెంటనే నిఫ్టీ50 ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌లో 593 పాయింట్లు (2.33 శాతం) నష్టపోయి 24,825.45 వద్ద ముగిసింది. అదే సమయంలో సెన్సెక్స్ కూడా 1,843 పాయి ట్లు (2.23 శాతం) పడిపోయి 80,722.94 వద్ద క్లోజ్ అయ్యింది. మార్కెట్‌లో ఒక్కసారిగా అమ్మకాల తుఫాను మొదలైంది.బడ్జెట్ ప్రకారం, ఫ్యూచర్స్ కాంట్రాక్టులపై ఎుును ఇప్పటి వరకు ఉన్న 0.02 శాతం నుంచి 0.05 శాతానికి పెంచనున్నారు. అంటే ఏకంగా 150 శాతం పెంపు. ఇక ఆప్షన్స్ ట్రేడింగ్‌లో ప్రీమియంపై 0.10 శాతం నుంచి 0.15 శాతానికి, అలాగే ఆప్షన్ ఎక్సర్‌సైజ్‌పై ఉన్న 0.125 శాతాన్ని కూడా 0.15 శాతానికి పెంచాలని ప్రతిపాదించారు. ఈ మార్పుల ఉద్దేశం ఒక్కటే అని ప్రభుత్వం చెబుతోంది ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌లో పెరిగిపోయిన ఊహాగానాలకు బ్రేక్ వేయడం. ఎందుకంటే లెక్కల ప్రకారం పది మంది రిటైల్ ట్రేడర్లలో తొమ్మిది మంది నష్టాల పాలవుతున్నారు.అసలు ఎుు అంటే ఏమిటిస్టాక్ మార్కెట్‌లో షేర్లు, ఫ్యూచర్స్, ఆప్షన్స్ కొనుగోలు--అమ్మకాలపై విధించే పన్నే సెక్యూరిటీస్ ట్రాన్సాక్షన్ ట్యాక్స్. లాభమొచ్చినా, నష్టమొచ్చినా, ప్రతి ట్రేడ్‌పైనా ఈ పన్ను కట్టాల్సిందే.

# మోహన్ బాబు వర్సిటీలో సినిమా తరహా శిక్షలా ..?

నటుడు మోహన్ బాబు విద్యాసేవ ఎలాంటిదో బట్టబయలు అయ్యింది. పైకి నీతి సూత్రాలు వల్లిస్తూ.. జలగల్లా పీక్కుతుంటున్న తీరు వెలుగుచూసింది. తను పేదలకు ఉచితగా విద్యను అందిస్తున్నానని చెబుతున్న బాంబికపు మాటలు ఉత్తవే అని తేలింది. ఇదంతా ఒక ఎత్తయితే ఇటీవల ఓ విద్యార్థి ఆత్మహత్య మరింత కలకలం రేపుతోంది. ఇక్కడి అవినీతిపై ప్రశ్నించిన విద్యార్థులను కిడ్నాప్ చేయించడం చూస్తే మోహన్‌బాబు ఆయన తనయుడు ఎంతకు తెగించారో అర్థం చేసుకోవచ్చు. నిజానికి కార్పోరేట్ కళాశాలల అవినీతి కథలు అనకొండలా బుసలు కొడుతున్నాయి. అనుమానాస్పద మరణాలు, ఆత్మహత్యలపై ప్రభుత్వాలు కిమ్మనడం లేదు. నయా ఆర్థిక విధానాల పుణ్యమా అని కార్పొరేట్ల చేతుల్లో చిక్కుకున్న విద్యావ్యవస్థకు ఇప్పటికే లాభార్జన ప్రధానంగా మారింది. అక్కడి నుండి తమ ఖజానాలు నింపుకోవడానికి, ఎంతటి దారుణమైనా చేసే మాఫియా ముఠాల స్థాయికి కార్పొరేట్ విద్యా వ్యవస్థ దిగజారుతున్న తీరుకు తాజా పరిణామం ఒక నిదర్శనం. ఇది ఒక్క మోహన్ బాబుకే పరిమితం కాదు. ఇప్పుడు మోహన్‌బాబు వ్యవహారం బయపడింది. గతంలో నారాయణ, శ్రీచైతన్య స్కూళ్లు, కాలేజీల్లో వందలమంది పిల్లలు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. అనుమానాస్పద మృతి చెందారు. ఇవన్నీ బయటకు రాకపోవడానికి ఘనత వహించిన పాలకుల తీరే కారణం. ఇక మోహన్ బాబు విద్యాసంస్థల వ్యవహారానికి వస్తే..ఫీజుల దందాపై గళమిప్పిన ఎస్ఎఫ్ఐ నేతలను కిడ్నాప్ చేయడానికి తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం బరితెగించిన తీరు దిగ్భ్రాంతిని కలిగిస్తోంది. బౌన్సర్లతో విద్యార్థి నేతలను బలవంతంగా ఎత్తుకుపోవడం, వారిపై అమానుషంగా దాడి చేయడం వంటి చర్యలు ఆ విశ్వవిద్యాలయంలో నేరాలు వ్యవస్థీకృతమైన తీరుకు, యాజమాన్య నేర ప్రవృత్తికి నిదర్శనాలు. సినిమాలో విలన్‌లా మోహన్ బాబు నిజజీవితంలో కూడా వ్యవహరించారన్న ఆరోపణలకు సమాధానం చెప్పుకోవాలి. విద్యాసంస్థల్లో సమస్యల పరిష్కారం కోసం విద్యార్థి సంఘాలు ఆందోళనలు చేయడం, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం సహజ పరిణామమే. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో జరిగింది కూడా ఇదే! కానీ, విద్యాసంస్థ యాజమాన్యం అన్ని పరిధిలను అతిక్రమించి ప్రశ్నించిన వారిని ఎత్తుకెళ్లి, భౌతికదాడులు చేసి, అంతం చేసేలా వ్యవహరించడం ఖచ్చితంగా బరితెగింపునకు నిదర్శనం. సొంత జిల్లాలో ఇంతటి దారుణం జరిగినా సిఎం చంద్రబాబు ఇప్పటి వరకు నోరు మెదపలేదు. దీనిగురించి ఆరా తీయలేదు. మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల దందాపై దుమారం రేగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ అధిక ఫీజుల వసూలు, నిబంధనల ఉల్లంఘనలపై ఆరోపణలు వచ్చాయి. రకరకాల పేర్లతో సాగిన ఫీజుల దందా శృతి మించడంతో నియంత్రణ సంస్థల జోక్యం, కోర్టుల దాకా ఈ వివాదాలు వెళ్ళాయి. దాదాపు 26 కోట్ల రూపాయలను యాజమాన్యం అక్రమంగా వసూళ్లు చేసినట్లు ఉన్నత విద్యామండలి నిర్ధారించింది. అక్రమ వసూళ్లకు పాల్పడటంతో 15 కోట్ల రూపాయల జరిమానాను ఉన్నత విద్యామండలి విధించింది. విద్యార్థుల తల్లిదండ్రులు తమ కష్టార్జితాన్ని వెనక్కి తీసుకోవడానికి పోరాటం కొనసాగించారు. మరోసారి ఉన్నత విద్యామండలిని ఆశ్రయించారు. ఇది యాజమాన్యానికి నచ్చలేదు. యూనివర్శిటీ ప్రాంగణానికి వారిని

పిలిపించి మోహన్‌బాబు కుమారుడు మంచు విష్ణు బౌన్సర్లతో దాడి చేయించడంతో వారు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివిధ విద్యార్థి సమస్యలపై పోరాటాలు చేసే విద్యార్థి సంఘాలు సహజంగానే ఈ దౌర్జన్యంపై దృష్టి సారించింది. విద్యార్థుల తల్లిదండ్రులకు న్యాయం చేయాలన్న డిమాండ్‌తో ఆందోళన చేపట్టింది, ఇది నచ్చని మోహన్‌బాబు యూనివర్శిటీ యాజమాన్యం విద్యార్థులను బెదిరించడానికి మాఫియా అవతారమెత్తి కిడ్నాప్‌లకు, దాడులకు దిగడం అమానుషం. వివాదం ప్రారంభమైన వెంటనే యాజమాన్యం సంయమనం పాటించి, విద్యార్థులతోనూ, వారి తల్లిదండ్రుల తోనూ చర్చించి ఉంటే పరిస్థితి ఇంత దూరం వచ్చేది కాదు. బయటకు నీతి వాక్యాలు చెప్పే మోహన్ బాబు తన యూనివర్సిటీలో ఇలాంటివి జరగకుండా చూసుకోవాల్సింది. కానీ ఆయనకూడా మైనంగా ఉండడం చూస్తుంటే ఇదంతా తెలిసీ చేస్తున్నారనే ప్రచారం సాగింది. విద్యార్థుల నిరసనను అణచివేయాలన్న దృష్టిలో దాష్టీకాలకు తెగించడం సరికాదు. విద్యార్థులు తమ హక్కుల కోసం ప్రశ్నించడం, నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు. నా యూనివర్ఇసటీ ఇది అని చెప్పడానిక కుదరదు. తాజా వ్యవహారంలో వెంటనే పోలీసులు స్పందించిన తీరు ప్రశంసనీయం. తక్షణమే వారు స్పందించకుంటే బౌన్సర్ల నిర్బంధంలో ఉన్న విద్యార్థి నేతల పరిస్థితి మరింత ఘోరంగా మారి ఉండేది. ఈ వ్యవహారంలో ఇప్పటికే విశ్వవిద్యాలయ పిఆర్ఓ సతీష్, మోహన్‌బాబు, మంచు విష్ణులపై కేసులు నమోదయ్యాయి. విచారణ పక్రియను వేగంగా పూర్తి చేసి, కిడ్నాపర్లు, వారి వెనుక వున్న వారిని కఠినంగా శిక్షించాలి. రాష్ట్ర ప్రభుత్వం కూడా స్పందించి విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న మోహన్‌బాబు యూనివర్శిటీని బ్లాక్ లిస్టులో పెట్టాలి. వారి తల్లిదండ్రుల నుండి అక్రమంగా వసూలు చేసిన కోట్లాది రూపాయల మొత్తాన్ని వెనక్కి ఇప్పించాలి. విద్యా సంస్థలు మాఫియా ముఠాలుగా మారకుండా, సామాజిక బాధ్యతతో పని చేసేలా, ఫీజులు, సదుపాయాలు, భద్రత వంటి అంశాల్లో అత్యంత పారదర్శకంగా వ్యవహరించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే! అందుకు చంద్రబాబు ప్రభుత్వం తక్షణం పూనుకోవాలి. విద్యార్థులకు అండగా ఉన్నామని నిరూపించాలి.

# గజ్వేల్ ఘనత చాటుదాం... మళ్లీ బిఆర్‌ఎస్‌నే గెలిపద్దాం



**● మున్సిపల్ ప్రచారంలో హరీష్ రావు పిలుపు**

**సిద్దిపేట,ఫిబ్రవరి5:** కేసీఆర్ గజ్వేల్ అభివృద్ధి ప్రదాత అని గజ్వేల్‌లో బీఆర్ఎస్‌ను మళ్ళీ గెలిపించుకోవాలని ఆ పార్టీ నేత, సిద్దిపేట ఎ÷-మెల్యే హరీష్‌రావు అన్నారు. చెప్పారు. 'కేసీఆర్ రాకముందు గజ్వేల్ ఎట్లుండే.. ఇప్పుడు ఎట్లుందన్నది ఆలోచించాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా గజ్వేల్ నియోజకవర్గంలోని ప్రజ్ఞాపూర్‌లో హరీష్‌రావు పర్యటించారు. అక్కడ పార్టీ శ్రేణులు నిర్వహించిన భారీ రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ చేసిన అభివృద్ధిని, రేవంత్‌రెడ్డి వైఫల్యాలను ఎండగట్టారు. 'గజ్వేల్‌లో ఎన్నికలు వచ్చాయి. మనకు అన్నం పెట్టిన వాళ్లకు, మనకు పని చేసిన వాళ్లకు, మనల్ని మంచిగా చూసుకున్న వాళ్లకే ఓటేయాలి. సద్దితిన్న రేవు తలవాలి' అని చెప్పారు. ప్రజ్ఞాపూర్-గజ్వేల్ రోడ్డు అప్పుడు ఎట్లుండే.. ఆ రోజు గజ్వేల్ దవాఖాన పందులకు నిలయంగా ఉండేది. ఈ రోజు 250 పడకల ఆసుపత్రి తెచ్చి పేదలకు కార్పొరేట్ వైద్యం అందించింది కేసీఆర్. గజ్వేల్‌కు ఆర్డీవో ఆఫీస్, రైలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఊర చెరువు, పాండవుల చెరువు సుందరీకరణ చేసింది కేసీఆర్ కాదా.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేదింటి ఆడబిడ్డ పెళ్లికి 1,00,116 అందించి మేనమామలా ఆదుకున్నది కేసీఆర్. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవిస్తే కేసీఆర్ కిట్‌తోపాటు 13,000 అందించిన ఘనత కేసీఆర్‌ది' అన్నారు. 'మహిళా రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలు, బీసీ, ఎస్సీ, మైనార్టీ బిడ్డల కోసం గురుకులాలు స్థాపించి చదువుల విప్లవం తెచ్చింది కేసీఆర్. ఒకప్పుడు గజ్వేల్‌లో మూడు రోజులకోసారి నీళ్లు వచ్చే పరిస్థితి పోయి.. ప్రతి ఇంటికి నల్లా ద్వారా మంచినీళ్లు అందించారు. బిందెలు పట్టే కష్టం లేకుండా చేసి, మహిళల కష్టాలు తీర్చింది కేసీఆర్. రైతుబంధు ఎందుకు వేయలేదు అంటే ఎలక్షన్ అయ్యాక ఇస్తా అంటున్నాడు రేవంత్. కరోనా కష్టకాలంలో కూడా కేసీఆర్ 11 సార్లు రైతుబంధు ఆపలేదు. ఇంటింటికీ బియ్యం, మందులు పంపారు. కానీ రేవంత్ రెడ్డి వచ్చాక ఇప్పటికీ రెండు రైతుబంధులు ఎగ్గొట్టిండు. ఇది మూడోది. ఎగ్గొట్టిన రెండు, ఇప్పుడు రావాల్సిన ఒకటి కలిపి మూడు రైతుబంధులు వెంటనే వేయాలని డిమాండ్ చేస్తున్నాం. కావాలంటే మాకు అభ్యంతరం లేదని ఎలక్షన్ కమిషన్‌కు మేమే లేఖ ఇస్తాం. 11వ తేదీలోగా రైతుబంధు వేయకపోతే రైతులు నిన్ను చీల్చి చెండాడుతారు' అని హరీష్‌రావు హెచ్చరించారు. 'త్యాగాలతో, ఆమరణ దీక్షతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహనీయుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్. రేవంత్ రెడ్డి నోరు తెరిస్తే చాలు బూతులు మాట్లాడే బూతుల పిత. ఎంతో కష్టపడి తెచ్చుకున్న తెలంగాణను రేవంత్ రెడ్డి ఆగమాగం చేస్తుండు. సర్వనాశనం చేసిండు. ముఖ్యమంత్రి హోదాలో ఉండి.. పెన్షన్ అడిగితే లాగుల తొండలు వదులుతా, హామీలు అడిగితే పేగులు మెడలో వేసుకుంటా అంటాడు. హార్వర్డ్ యూనివర్సిటీకి వెళ్లి వచ్చానని చెప్పుకునే రేవంత్ రెడ్డి బుద్ధి.. కుక్క తోక వంకర అన్నట్టే ఉంది. గతంలో రూ. 400 ఉన్న పెన్షన్‌ను రూ.2000 చేసింది కేసీఆర్. రేవంత్ రెడ్డి రూ.4000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి సగం కాలం గడిచినా ఒక్క రూపాయి పెంచలేదు. ఇప్పటివరకు ఒక్కో అవ్వతాతకు రూ.52,000 ప్రభుత్వం బాకీ పడింది' అని చెప్పారు. 'మహిళలకు నెలకు రూ.2500 ఇస్తామన్నాడు. ఎవరికైనా వచ్చిందా.. ఫ్రీ బస్సు అని మగోళ్లకు డబుల్ టికెట్ కొట్టి, ఆడవాళ్లకు తిప్పలు పెట్టారు. పువ్వు గుర్తు వాళ్ళు ఎన్నడైనా ఒక్క రూపాయి పని చేశారా.. అక్షింతలు పంచడం తప్ప ఏమైనా చేశారా.. యాదాద్రి నరసింహ స్వామి గుడి కట్టింది కేసీఆర్. గజ్వేల్ వెంకటేశ్వర స్వామి గుడి, రామాలయం, శివాలయం అద్భుతంగా కట్టించింది కేసీఆర్. పనిచేసే వాళ్లకు ఓటేద్దామా.. అక్షింతలు వేసే వాళ్లకు ఓటేద్దామా.. కేసీఆర్ ముస్లిం మైనార్టీ పిల్లల చదువు కోసం ఆలోచించి రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టారు. షాదీ ముబారక్ ఇచ్చారు. రేవంత్ రెడ్డి వచ్చాక మైనార్టీల కోసం ఒక్క రూపాయి పనిచేశారా.. ఎరువు బస్తాలు ఇచ్చే తెలివి లేదు. చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు. రేవంత్‌రెడ్డీ నువ్వు కేసీఆర్‌ని తిడతావా.. నీ మొఖానికి పండిన వడ్లు కొనే తెలివిలేదు. దళితబంధు బంద్ పెట్టి రాష్ట్రాన్ని ఆగమాగం చేస్తున్నావు. మన తెలంగాణను కాపాడు కోవాలంటే మున్సిపల్ ఎన్నికల్లో కారు గుర్తుకే ఓటేయాలి. ఇప్పుడు గెలిచిన కౌన్సిలర్లు ఐదేళ్లు ఉంటారు. రెండేళ్లలో వచ్చేది మళ్ళీ కేసీఆర్ ప్రభుత్వమే. ప్రజ్ఞాపూర్ గౌరవం నిలబడాలంటే బీఆర్ఎస్ గెలవాలి' అని చెప్పారు. వంటేరు ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్తీనెయ్యి..లడ్డూ గట్టిదనం గురించి ప్రశ్నిస్తే.. ఆర్గానికి నెయ్యి పేరుతో బురిడీ కొట్టించారు

**● తిరుమల కల్తీపై మరోమారు మంత్రి పయ్యావుల విమర్శలు**

**అమరావతి,ఫిబ్రవరి5:** శ్రీవారి లడ్డూ కల్తీ విషయంలో అనుమానాలపై వాస్తవాలు చెబుతున్నామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేశారు. వేంకటేశ్వర స్వామి లడ్డూ గట్టిగా ఉందని, సువాసన లేదని భక్తులు గతంలో తమకు ఫిర్యాదు చేశారని తెలిపారు. అప్పటి ఈవో ధర్మారెడ్డికి పోటు కార్మికులు చెపితే.. ఆర్గానిక్ నెయ్యి అలానే ఉంటుందని చెప్పారని ప్రస్తావించారు. ఈవో తన విధి నిర్వహణలో భాగంగా శాంపిల్స్ పంపారని గుర్తు చేశారు. రిపోర్టుతో అందరు నివ్వెరపోయారన్నారు. కల్తీ జరిగినట్లుగా నివేదిక వచ్చిందని పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. గురువారం ఆయన అమరాతి సచివాలయంలో మీడియాతో మాట్లాడారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆ విషయాలను ప్రజల ముందు పెట్టారని, నాటి రిపోర్టును వివరించారని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ.. 'ఈ కల్తీ వ్యవహారాన్ని తేల్చడానికి సిట్‌ను ఏర్పాటు చేశాం. దీనిలో మరో ఇద్దరు అధికారులను యాడ్ చేసి సీబీఐ ఆధ్వర్యంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించారు. టీటీడీలో ఇలాంటివి భవిష్యత్తులో జరగకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కటీ తెలిసే జరిగింది. తెలియక కాదు... సీఎఫ్టీఆర్ఐ కూడా మరో నివేదిక ఇచ్చింది. బెటాసిస్టో స్టిరాయ్ దీనిలో ఉన్నట్లు పేర్కొంది.

ఇంత తెలిసిన తర్వాత కూడా టీటీడీ మాజీ చైర్మన్ ఈ విషయాన్ని తొక్కిపెట్టారు. 60 లక్షల లీటర్లు కల్తీ నెయ్యి సరఫరా చేశారు, రూ.234 కోట్లు దుర్వినియోగమైంది' అని మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. చిన్న అప్పన్న బోలేబాబా డెయిరీ దగ్గరకు వెళ్లి ఈ టెండర్ ఇవ్వాలని కోరారని.. వారు అంగీకరించలేదని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. 'వారిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టారు. తర్వాత కూడా వారి సంస్థను తీసుకోవడం కుదరదని.. ఏఆర్ డెయిరీ, వైష్ణవి డెయిరీల ద్వారా సరఫరా చేయించారు. కిలోకు రూ.35లు నష్టానికి వారు సరఫరా చేశారు. ఇది వారికి ఎలా సాధ్యమైందో ఆలోచించాలి. రూ.320లకు నెయ్యి ఎలా ఇచ్చారు... బోలే బాబా అనే సంస్థ నెయ్యి అని పిలువబడే నెయ్యిని తయారు చేశారు. ఫామాయిల్, పామ్ కెర్నల్ ఆయిల్‌ను నెయ్యి వాసన



వచ్చేలా, రంగువచ్చేలా తయారు చేశారు. బోలేబాబాలో పదిమంది ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. వీరిలో స్వీపర్లు, వాచ్‌మెన్‌లు కాకుండా ఆరుగురు ఉన్నారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# బొర్ర గణేష్ ఆలయంలో సంకటహర చతుర్ధి వేడుకలు...



( బాసర ప్రతినిధి) : నిర్మల్ జిల్లా:- బాసర మండల కేంద్రంలోని బొర్ర గణేష్ గల్లీలోని ఉదయం 4:00కి అభిషేకం గణేశునికి ప్రత్యేక పూజలు చేస్తున్న కాలనీవాసులు గ్రామస్తులు.బాసరలోని పురాతన బొర్ర గణేష్ ఆలయంలో సంకటహర చతుర్థి పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి వివిధ ద్రవ్యాలతో అభిషేకం, నైవేద్య సమర్పణ, మహా హారతి కార్యక్రమాలు జరిగాయి. స్థానికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయమంతా గణనాథుని నామస్మరణతో మారుమోగి ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

# LOC అందజేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి. విఠల్ రెడ్డి



భైంసా 05ఫిబ్రవరి. భైంసా మండలం కేంద్రం లోని తన నివాసం లోని నర్సాపూర్ మండలంలోని చాక్ పెల్లి గ్రామానికి చెందిన వినాయక్ అనే వ్యక్తికి ఆరోగ్యం బాగాలేక నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి మన ప్రజా ప్రభుత్వం నుండి మొదటిసారి ఐదు లక్షలు మళ్ళీ ఇప్పుడు మూడు లక్షలు మొత్తం ఎనిమిది లక్షల రూపాయల LOC బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది LOC మంజూరు చేసి ఇచ్చినందుకు మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు శ్రీ జూపల్లి కృష్ణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు శ్రీ జి.విఠల్ రెడ్డి ఈ కార్యక్రమంలో చాక్ పెల్లి సర్పంచ్ సుధాకర్,ఉపసర్పంచ్ ప్రవీణ్, భాధితుని కుటుంబ సభ్యులు తదితరులు పాలుగోన్నారు

# 11వ డివిజన్ ప్రజలారా మీ ఇంటి ఆడబిడ్డ గా ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అంటున్న బిజెపి అభ్యర్థి చిలుక భారతి





గోదావరిఖని :11వ డివిజన్ బిజెపి అభ్యర్థి చిలుక భారతి ఇంటింట ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా చిలుక భారతి మాట్లాడుతూ మీ ఇంటి ఆడబిడ్డగా ప్రజాసేవకై మీ ముందుకు వస్తున్న మీ ఇంటి బిడ్డని,ఆశీర్వదించి గెలిపించగలరని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రునికి పరామర్శించిన ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్



భైంసా 05ఫిబ్రవరి : కొద్ది సమయం క్రితం బెల్ తరోడ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఎస్.ఎస్. కాటన్ ఫ్యాక్టరీ సమీపంలో కారు బైక్‌ను ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న వెంటనే ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్ తమ కార్యాలయం నుండి హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు.అక్కడ పరిస్థితిని పరిశీలించి, దగ్గరలో ఉన్న అంబులెన్స్ ద్వారా గాయపడిన వ్యక్తిని వెంటనే ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేశారు.బాధితుడికి త్వరితగతిన వైద్యం అందేలా స్వయంగా పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాధితునికి ధైర్యం చెప్పి, అవసరమైన సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# 41వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్ గడపగడపకు ప్రచారం





గోదావరిఖని : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎలక్షన్ లో భాగంగా 41 వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్ గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ బంగి అనిల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికలలో నన్ను కార్పొరేటర్ గా గెలిపిస్తే డివిజన్ కు పలు విధాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజలందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా ఇంట్లో వాడిలా మెదులుతూ తగిన విధంగా సహాయ పడతానని అనిల్ కుమార్ పేర్కొన్నారు.కావున డివిజన్ ప్రజలందరూ గమనించి తనను అధిక మెజారిటీతో గెలిపించాలని సందర్భంగా ఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డివిజన్ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో రోబోటిక్స్ శిక్షణ అనివార్యం




జైపూర్, ఫిబ్రవరి :5:ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు రోబోటిక్స్ శిక్షణ అనివార్యం అని జైపూర్ విద్యాధికారి బి శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇందారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం సోహం అకాడమీ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో రోబోటిక్స్ ఇన్ అకాడమిక్స్ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా ఎంఈఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ శిక్షణకు ఏ ఎం డి సంస్థ ఆర్థిక మద్దతు ఇవ్వగా,66 మంది విద్యార్థులు ఉత్సాహంగా శిక్షణలో పాల్గొన్నారన్నారు.రోబోటిక్స్ ఇంజనీర్లతో పాటు ట్రైనర్లు శిక్షణను అందించి,శిక్షణ అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లతో పాటు పాఠశాలకు రోబోటిక్స్ కిట్ అందించారని తెలిపారు.విద్యార్థుల్లో సృజనాత్మక, సమస్య పరిష్కార నైపుణ్యాలు, సాంకేతిక ఆసక్తి పెంపొందించడంలో రోబోటిక్స్ శిక్షణ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ ఇంజనీర్ దినేష్, ట్రైనర్లు ఏం రాకేష్ ,సాయి చరణ్ ,అశ్విత్, రఘువరన్ ,సన్నీ కృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# కొమ్ము శ్రీనివాస్ యాదవ్ సంతాప సభ.



మంచిర్యాల జిల్లా ఫిబ్రవరి 5: భీమారం మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో భీమారం మండల అధ్యక్షులు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ అకాల మరణాన్ని స్మరించుకొని వారి ఆత్మ శాంతిం చేకూరాలని సంతాప సభ చేయడం జరిగింది ఈ కార్య క్రమానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ జిల్లా అధ్యక్షులు చిల్లారపు సంతోష్ యాదవ్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తి దారుల సంఘం మండల అధ్యక్షులుగా కార్యక్రమాలు నిర్వ హిస్తూ ఉత్సాహంగా గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి ప్రతి కార్య క్రమంలో పాల్గొంటూ ఎన్నో సేవలు అందించిన గొప్ప మహనీ యుడు కొమ్ము శ్రీనివాస్ యాదవ్ ఈరోజు మనలో లేకపోవడం చాలా బాధాకరమని వారి ఆత్మ శాంతి చేకూరాలని వారి కుటుం బానికి తెలంగాణ రాష్ట్ర గొర్రె మేకల పెంపకం వృత్తి దారుల సంఘం ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ సంతాప సభ అని అన్నారు కుల పెద్ద కొమ్ము లింగన్న యాదవ్ నియోజ కవర్గ అధ్యక్షులు పోతం సమ్మన్న యాదవ్ నియోజకవర్గ ప్రధాన కార్య దర్శిమెండే మల్లేష్‌యాదవ్ ఉపాధ్యక్షులు కేశవేణి సత్యనారాయణ యాదవ్ ప్రధాన కార్యదర్శి దారవేణి తిరుపతి యాదవ్ ఉప సర్పంచ్ గోల కిట్టయ్య యాదవ్ మండల గౌరవ అధ్యక్షులు వేల్పుల పర్వతాలు యాదవ్ కొమ్ము జయరాజు యాదవ్ విజయరాజు యాదవ్ దేవేందర్ యాదవ్ ఆవరగాని శ్రీనివాస్ యాదవ్ కొమ్ము మల్లేష్ యాదవ్ కొమ్ము రామన్న యాదవ్ కొమ్ము శంకరన్న యాదవ్ ఒదన్న యాదవ్ సతీష్ యాదవ్ కొమ్ము సురేందర్ యాదవ్ మల్లెత్తుల నరేష్ యాదవ్ రంజిత్ యాదవ్ దుశ్యాంత్ యాదవ్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పోరెడ్డి రవి సత్యం రాజబాబు సాగర్ నాయకులు పాల్గొన్నారు

# హోటల్ వ్యాపారి భారీ మోసం

## లబోదిబోమంటున్న బాధితులు

భీమారం, ఫిబ్రవరి 5, భీమారం లో ఇసుక రీచ్‌లో భాగస్వామ్యం ఇస్తానని చెప్పి కోట్ల రూపాయల మేర మోసానికి పాల్పడిన ఘటన భీమారం గ్రామంలో కలకలం రేపుతోంది. ఈ మేరకు భీమారం నివాసి కొత్త పోటు మహేష్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రకారం, భీమారం గ్రామానికి చెందిన వేముల శ్రావణ్ గౌడ్ (హోటల్ వ్యాపారి) గత ఆరు నెలల క్రితం ఇసుక రీచ్‌ల లో భాగస్వామ్యం ఇస్తానని చెప్పి మహేష్ వద్ద నుండి రూ.11 లక్షలు తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఇప్పటివరకు భాగస్వామ్యం ఇవ్వకపోవడమే కాకుండా డబ్బులు కూడా తిరిగి చెల్లించకుండా కాలయాపన చేస్తూ వచ్చాడని ఆరోపించారు. తేదీ 04.02.2026 న ఉదయం ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి అతని ఇంటికి, హోటల్‌కు వెళ్లి చూడగా రెండూ తాళం వేసి మూసివేసి ఉండటాన్ని గమనించినట్లు తెలిపారు. తదుపరి విచారణలో ఇదే విధంగా వేముల శ్రవణ్ గౌడ్ పలువురు వ్యక్తుల వద్ద నుండి కూడా డబ్బులు వసూలు చేసినట్లు వెలుగులోకి వచ్చింది. నాసాని సువర్ణ, కొతపోటు రంజిత్ రెడ్డి, పుసాల రాజేష్, పోతు నిశాంత్ రెడ్డి, పుసాల రుద్ర శర్మ, కొమ్ము తరుణ్, మామిడి సురేష్, బోయిని కుమార్ తదితరుల వద్ద నుండి లక్షల రూపాయలు తీసుకున్నట్లు సమాచారం. ఇతరులతో కలిపి మొత్తం సుమారు రూ.1.50 కోట్లు వరకు డబ్బులు వసూలు చేసి, ఎలాంటి భాగస్వామ్యం ఇవ్వకుండా పరారైనట్లు బాధితులు ఆరోపిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు. ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు వెలువడాల్సి ఉంది.


# భీమారం లో గంజాయి రవాణా చేస్తూ ముగ్గురు అరెస్ట్

## 105 గ్రాములు పట్టివేత సి ఐ నవీన్ కుమార్




భీమారం : గంజాయి త్రాగి, రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు భీమారం ఎస్సై ఎ.రాజేందర్ తెలిపారు.ముందస్తు సమాచారం మేరకు .సెగ్యం ఆదిత్య, దుర్గం సందీప్,.పెద్దల అంజి లను పట్టుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు .విచారణలో వారి వద్ద నుంచి 105 గ్రాముల గంజాయి మరియు ఒక బైక్ సెల్ ఫోన్ స్వాధీన పరుచుకున్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ ఇలాంటి నేరాలు ఎవరు చేసిన అరెస్ట్ చేసి జైలుకి పంపిస్తామని తెలిపారు.ఎవరికీ అయినా సమాచారం తెలిస్తే 100 కి డయల్ చేయండి. సమాచారం ఇచ్చినవారి పేర్లు గొప్యంగా ఉంచబడుతాయి అని అన్నారు.ఈ సందర్భంగా భీమారం ఎస్ఐ మరియు సిబ్బందిని ని అభినందించిన సిఐ నవీన్ కుమార్..ఈ కార్యక్రమం లో జైపూర్ ఎస్ఐ రాజశేఖర్, భీమారం ఎస్ఐ రాజేందర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# భోజనం తర్వాత యాలకులు తింటున్నారా? అయితే తప్పక తెలుసుకోవాల్సిందే!



భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలుకలు తింటే శరీరంలో అద్భుతమైన మార్పులు వస్తాయనే టాక్ ప్రధానంగా వినిపిస్తుంది. చాలా మంది ఇప్పటికే భోజనం అనంతరం యాలక్కాయ తినే అలవాటు ఉన్నవారు ఉన్నారు. అసలు భోజనం తర్వాత యాలుక్కాయ తినటం మంచిదేనా? ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయి అనేది తెలుసుకుందాం.భోజనం తర్వాత యాలుకలు... ఆరోగ్య ప్రయోజనాలు పచ్చ యాలక్కాయ భారతీయ వంటకాల్లో సాధారణ సుగంధ ద్రవ్యం. దీన్ని రకరకాల ఆహారాలలో టీ, స్వీట్లు, బిర్యానీ వంటి వాటిలో విస్తృతంగా వాడతారు. చాలా ఇళ్లలో భోజనం అనంతరం అతిథులకు సోంపుతో పాటు యాలక్కాయ ఇవ్వటం ఒక అలవాటు. అయితే భోజనం తర్వాత యాలుకలు తీసుకోవటం కొన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగిస్తాయి.భోజనం తర్వాత యాలుకలు తింటే ప్రయోజనం ఇదే నోటి ఫ్రెష్‌నెస్ కోసం, భోజనం తర్వాత బలమైన వాసనలను తగ్గించడానికి చాలా మంది యాలక్కాయను ఉపయోగిస్తారు. భోజనం తర్వాత యాలక్కాయలు తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. ఇది మన శరీరంలో షుగర్ లెవెల్స్ ను పెరగకుండా చేస్తుంది. హై బ్లడ్ ప్రెషర్ తో బాధపడే వారికి బ్లడ్ ప్రెషర్ ను తగ్గిస్తుంది.చర్మ ఆరోగ్యానికి యాలుకలు బెస్ట్ కడుపులో మంటతో బాధపడే వారికి కడుపులో మంట తగ్గడానికి దోహదం చేస్తుంది. కడుపు నొప్పి, కడుపు ఉబ్బరం వంటి అనేక సమస్యలకు ఇది పరిష్కారాన్ని సూచిస్తుంది. వికారం, వాంతులు వంటి సమస్యలతో ఇబ్బంది పడే వారికి ఆ సమస్యలను తగ్గిస్తుంది. గొంతు ఆరోగ్యానికి దోహదం చేస్తుంది. అంతేకాదు ఒకటి లేదా రెండు యాలుకలను తినటం మన చర్మ ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.వీరు యాలుకలు ఎక్కువ తీసుకోవద్దు భోజనం తర్వాత ఒకటి లేదా రెండు యాలకులను తీసుకోవడం వల్ల నోరు తాజాగా ఉంటుంది. అయితే యాలుకలను ఎక్కువగా తీసుకోకూడదు. వాటిని ఎక్కువగా తీసుకుంటే నోటిలో మంటగా అనిపిస్తుంది. ఇది అనవసరమైన ఆరోగ్య సమస్యలను కూడా కలిగించవచ్చు. గర్భిణీలు యాలకలను ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. ఒకటి లేదా రెండు మాత్రమే తీసుకుంటే ఆరోగ్యానికి దోహదం చేస్తుంది.

Edited,Printed,Published and Owend by Mare Chinnababu , Printed at sravanthi prienters , rtc crass road ,Hyderabad-500001. Published at Plat no : 223 , Gajula Ramaram , Road 1, Hyderabad - 500001, Telangana. Editor : Mare Chinnababu , (TGTEL/33/B45017) e-mail : vaarthpatrika@gmail.com , Cell : 9490617567 , 99081 21111,